


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక





హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 239, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, సోమవారం - 07 - అక్టోబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధులు..

ప్రారంభించిన ప్రధాని మోదీ

18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ

ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ



2

## ఎన్‌కౌంటర్‌లో 36 మంది నక్సల్స్ మృతి..
## చరిత్రలోనే అతిపెద్ద ఘటన!

మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ..

నారాయణ్‌పూర్-దంతెవాడ జిల్లా సరిహద్దులోని నెందూర్-తుల్‌తులి అటవీ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్




2

## ఇజ్రాయెల్‌కు ట్రంప్ కీలక సూచన

ఇరాన్ అణు స్థావరాలను ధ్వంసం చేయాలి..

ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం

ఇరు దేశాలు పరస్పరం మిస్సైళ్లు, బాంబుల వర్షం



2

## ఫామ్ హౌస్‌లపై కొనసాగుతున్న రాజకీయ రగడ..




- అక్రమమైతే నేనే కూలుస్తా..
- కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన, సుందరీకరణను స్వాగతిస్తున్నా
- ఇరవై ఏళ్ల క్రితమే అన్నీ పరిశీలించి, అధికారులతో కూడా చర్చించి ఫామ్ హౌస్ నిర్మించా
- తనకు మినహాయింపులు వద్దని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ

# కాకా పేదల మనిషి..
# ఆయన పేదోళ్ల ధైర్యం..

తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన అతి కొద్దిమందిలో కాకా ఒకరు

కాకా జయంతిని ప్రభుత్వం అధికారికంగా చేయాలని నేను అధికారులను ఆదేశించా

తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మరుగున పడకూడదని కాకా సోనియమ్మను ఒప్పించారు



హైదరాబాద్: జి.వెంకటస్వామి (కాకా) 95వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన అతి కొద్దిమందిలో కాకా ఒకరు అని, గతంలో ఉన్నవారు కాకాను కాంగ్రెస్ పార్టీ కోణంలో చూశారో.. లేక ఆయన్ను ప్రజల నుంచి దూరం చేయాలనుకున్నారో తెలియదన్నారు. కాకా జయంతిని ప్రభుత్వం అధికారికంగా చేయాలని నేను అధికారులను ఆదేశించా అని, ఆనాడు తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మరుగున పడకూడదని కాకా సోనియమ్మను ఒప్పించారన్నారు. ఇప్పుడు గొప్పలు చెప్పుకుంటున్న వాళ్లు ఆనాడు ఎన్నికల్లో గెలిచేందుకు మిగతా..2లో

## మూసీ వెనక దాక్కున్న ముసుగు దొంగ ఎవరు..?

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్



హైదరాబాద్ : మూసీ నది ప్రక్షాళన పేరుతో.. పేదల జీవితాలతో ఆటాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా.. రైతు రుణమాఫీ, రైతుబంధు ఎగ్గొట్టిన రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. రేవంత్ సర్కార్ పరిపాలనపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతు రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తున్న మురికి దొంగ ఎవరు..? అని కేటీఆర్ నిలదీశారు. రైతుబంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు..? మహిళలకు వంద రోజుల్లోనే నెలకు రూ. 2500 ఇస్తా అని చెప్పి తప్పించుకు తిరుగుతున్న మోసగాడు ఎవరు..? అవ్వ, తాతలకు నెలకు రూ. 4000 ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు..? ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తా అని మాట తప్పిన దగావీరుడు ఎవరు..? మూసీ బ్యూటిఫికేషన్ పేరిట రూ. 1,500,000,000 కోట్ల లూటిఫికేషన్‌కి తెరతీసిన ఘనుడు ఎవరు..? అని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## లడ్డూ ప్రసాదంపై టీడీపీ రాజకీయాన్ని కొనసాగిస్తోంది



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ మరోసారి విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసిన తర్వాత కూడా... తిరుమల లడ్డూ ప్రసాదంపై టీడీపీ రాజకీయాన్ని కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఈరోజు ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ను ఆయన బీజేపీతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ట్యాగ్ చేశారు. నిన్న నిర్వహించిన మీడియా సమావేశంలో కూడా సీఎం చంద్రబాబుపై జగన్ విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు మీకు మొట్టికాయలు వేస్తూ తీర్పును వెలువరించిందని... అయినా సిగ్గు లేకుండా తీర్పును వక్రీకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. లడ్డూ కల్తీ వ్యవహారంలో సుప్రీంకోర్టు సీరియస్ అయిందని... అయినా అబద్ధం మీద అబద్ధం చెప్పుకుంటూ పోతున్నారని దుయ్యబట్టారు. మనిషి

# వకుళమాత వంటశాల ద్వారా రోజుకు 1.25 లక్షల మందికి ఆహారం

- ప్రారంభించిన సీఎం చంద్రబాబు

తిరుమలలో రూ.13.40 కోట్లతో వకుళమాత వంటశాల...

- తిరుమలలో ప్రక్షాళన ప్రారంభించామన్న చంద్రబాబు
- భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు అందిస్తామని వెల్లడి




తిరుపతి: తిరుమలలో రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను సీఎం చంద్రబాబు నేడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వకుళమాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. రోజుకు 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చని వెల్లడించారు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చని తెలిపారు. తరిగొండ వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో రోజుకు 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చని... శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశామని చంద్రబాబు చెప్పారు. "ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది... మిగతా..2లో




- బంగాళాఖాతంలో అల్పపీడనం..
- అల్పపీడనం ప్రభావం ఏపీ, తెలంగాణపై తీవ్రంగా ఉండనుందని ఐఎండీ హెచ్చరిక
- రాయలసీమలోని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- తెలంగాణలోని పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలుంటాయన్న వాతావరణ శాఖ

# డ్రగ్స్ డబ్బుతో కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేస్తోంది..

- ప్రధాని సంచలన వ్యాఖ్యలు..
- ఢిల్లీలో రూ. 5000 కోట్ల విలువైన డ్రగ్స్ రాకెట్‌లో కాంగ్రెస్ నేత
- దేశంలోని యువతను డ్రగ్స్ వైపు నెట్టాలని, ఈ దందాలో వచ్చే డబ్బులను ఎన్నికలో వినియోగించి, గెలవాలని ఆ పార్టీ కోరుకుంటోంది




ఢిల్లీ: మహారాష్ట్రలో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఢిల్లీలో రూ. 5000 కోట్ల విలువైన డ్రగ్స్ రాకెట్‌లో కాంగ్రెస్ నేత ఉండటాన్ని ప్రస్తావించారు. దేశంలోని యువతను డ్రగ్స్ వైపు నెట్టాలని, ఈ దందాలో వచ్చే డబ్బులను ఎన్నికలో వినియోగించి, గెలవాలని ఆ పార్టీ కోరుకుంటోందని ఆరోపించారు. అక్టోబర్ 02న దక్షిణ ఢిల్లీలోని మహిపాల్‌పూర్‌లోని ఓ గోడౌన్‌లో ఢిల్లీ పోలీసులు 560 కిలోల కొకైన్, 40 కిలోల హైడ్రోపోనిక్




## తిరుమలకు వీఐపీలు వచ్చినప్పుడు హడావుడి ఉండకూడదు: చంద్రబాబు

- తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలన్న చంద్రబాబు
- కొండపై గోవింద నామస్మరణం తప్ప మరేమీ వినిపించకూడదని వ్యాఖ్య
- తిరుమల పవిత్రత, నమ్మకాన్ని కాపాడేలా పని చేయాలని సూచన

## పరువు నష్టం కేసు..
## రాహుల్‌కు సమన్లు పంపిన పూణె కోర్టు

- అక్టోబర్ 23న కోర్టు ఎదుట అక్టోబర్ 23న హాజరుకావాలి
- లండన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ.. సావర్కర్‌పై అభ్యంతరక వ్యాఖ్యలు
- రాహుల్ గాంధీ చెప్పినట్లు సావర్కర్ జీవితంలో అలాంటి ఘటనన జరగలేదని సత్యకి సవార్కర్ స్పష్టం




ఢిల్లీ: పరువు నష్టం దావా కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మహారాష్ట్రలోని పుణె ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. లండన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ.. సావర్కర్‌పై అభ్యంతరక వ్యాఖ్యలు చేసినట్లుగా ఆయనముని మనవడు సత్యకి సావర్కర్ గత ఏడాది పుణెలోని ఓ కోర్టులో పరువు నష్టం దావా దాఖలు చేశారు. హిందుత్వ సిద్ధాంతాలకు సంబంధించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ కేసును జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు బదిలీచేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు అక్టోబర్ 23న కోర్టు ఎదుట అక్టోబర్ 23న హాజరుకావాలని శుక్రవారం ఆదేశించింది.

# ఇజ్రాయెల్‌కు ట్రంప్ కీలక సూచన

ఢిల్లీ: ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. ఇరు దేశాలు పరస్పరం మిస్సైళ్లు, బాంబుల వర్షం కురిపించుకుంటున్నాయి. దీంతో పశ్చిమాసియాపై యుద్ధ మేఘాలు అలముకున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణుస్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. నార్త్ కరోలినాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ఈ విధంగా వ్యాఖ్యానించారు. ఇరాన్ అణు కేంద్రాలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుందనే అంశంపై ఇటీవలే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ను ఓ విలేకరి ప్రశ్నించగా.. ఆయన స్పందించలేదు. ఈ క్రమంలో బైడెన్ వైఖరిని ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రతీకార దాడులను ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలతో మొదలు పెట్టాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచం మొత్తానికి అణ్వాయుధాలతోనే పెను ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ముందుగా ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేయాలన్నారు. ఆ తర్వాత మిగతా టార్గెట్లపై ఆలోచించొచ్చన్నారు.

## ఎన్‌కౌంటర్‌లో 36 మంది నక్సల్స్ మృతి..

# చరిత్రలోనే అతిపెద్ద ఘటన!

ఢిల్లీ: మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. నారాయణ్‌పూర్-దంతెవాడ జిల్లా సరిహద్దులోని నెందూర్-తుల్‌తులి అటవీ ప్రాంతంలో నిన్న మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య 36కు పెరిగింది. తొలుత ఏడుగురు మృతి చెందినట్టు వార్తలు రాగా, ఆ తర్వాత ఆ సంఖ్య క్రమంగా పెరుగుతూ 36 వద్దకు వచ్చి ఆగింది. అయితే, ఈ విషయాన్ని పోలీసులు ఇప్పటి వరకు ధ్రువీకరించలేదు. మావోయిస్టు పార్టీ కాయ్-6కు చెందిన శ్రేణులే మృతి చెందారని, వీరిలో ఆ పార్టీ దండకారణ్యం రాష్ట్ర కమిటీ సభ్యుడు, విజయవాడకు చెందిన జోరిగె నాగరాజు అలియాస్ రామకృష్ణ, అలియాస్ కమలేశ్ అలియాస్ విష్ణు (52) కూడా ఉన్నట్టు తెలుస్తోంది. సాయంత్రానికి 14 మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఎస్ఎల్ఆర్ తుపాకులు వంటి 36 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కూంబింగ్ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు

హైదరాబాద్/అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన మరో అల్పపీడనం ప్రభావం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం (ఐఎండీ) అంచనా వేసింది. అల్పపీడనం ప్రభావం ఏపీ, తెలంగాణపై తీవ్రంగా ఉండనుందని ఐఎండీ హెచ్చరించింది. నైరుతి బంగ్లాదేశ్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావం కారణంగా ఉత్తర బంగాళాఖాతం, బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్‌కు చేరువగా బంగాళాఖాతంలో ఏర్పడిందని ఐఎండీ తెలిపింది. తెలుగు రాష్ట్రాలతో పాటు పశ్చిమ బెంగాల్‌పై కూడా దీని ప్రభావం కారణంగా నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఇక ఈ అల్పపీడనం ప్రభావంతో రానున్న నాలుగు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఈ ప్రాంతంలోని జిల్లాలకు ఐఎండీ అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏపీలోని తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కర్నూలు, శ్రీ సత్యసాయి, నంద్యాల, అనంతపురం, ప్రకాశం, వైఎస్ఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఇక తెలంగాణలోని హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఇవాళ అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఆదివారం నాడు నాగర్ కర్నూల్, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, నిజామాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, వికారాబాద్, జోగులాంబ గద్వాల్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట, మెదక్ జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

## పరువు నష్టం కేసు..

# రాహుల్‌కు సమన్లు పంపిన పూణె కోర్టు

మొదటి పేజి తరువాయి

ఐదారుగురు మిత్రులతో కలిసి ఓ ముస్లిం వ్యక్తిపై దాడి చేసి తాను సంతోషించినట్లు సావర్కర్ తన పుస్తకంలో పేర్కొన్నట్లు లండన్‌లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. రాహుల్ గాంధీ చెప్పినట్లు సావర్కర్ జీవితంలో అలాంటి ఘటనన జరగలేదని సత్యకి సవార్కర్ స్పష్టంచేశారు. అలాంటిది ఏదీ సావర్కర్ తన పుస్తకాల్లో ఎక్కడా రాయలేదని స్పష్టంచేశారు. దురుద్దేశపూర్తకంగా రాహుల్ గాంధీ సావర్కర్‌పై ఈ వ్యాఖ్యలు చేశారంటూ అభ్యంతరం వ్యక్తంచేశారు. కోర్టు ఆదేశాల మేరకు దీనిపై విచారణ జరిపిన పూణె పోలీసులు.. సావర్కర్‌పై రాహుల్ గాంధీ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడం వాస్తవమేనంటూ కోర్టుకు నివేధిక సమర్పించారు. దీన్ని పరిగణలోకి తీసుకున్న కోర్టు.. దీనిపై అక్టోబర్ 23న కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలంటూ రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసినట్లు సత్యకి సావర్కర్ తరపు న్యాయవాది సంగ్రమ్ కోలాట్కర్ తెలిపారు.

## డ్రగ్స్ డబ్బుతో కాంగ్రెస్

# ఎన్నికల్లో పోటీ చేస్తోంది..

మొదటి పేజి తరువాయి



560 కిలోల కొకైన్, 40 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.5620 కోట్లగా అంచనా వేశారు. ఈ డ్రగ్స్ కేసులో పోలీసులు ఐదుగురిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు తుషార్ గోయల్‌కి కాంగ్రెస్ పార్టీతో సంబంధాలు ఉన్నాయని గుర్తించారు. అయితే, కాంగ్రెస్ మాత్రం అతడితో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించింది. తుషార్ గోయల్ గతంలో 2022 వరకు ఢిల్లీ పీసీసీ ఆర్టీఐ సెల్ చైర్మన్‌గా పనిచేశాడనే విషయం విచారణలో వెల్లడైంది. అతడి సోషల్ మీడియా ప్రొఫైల్‌లో ఇప్పటికీ ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ ఆర్టీఐ సెల్ చైర్మన్ అనే బిరుదు ఇంకా ఉంది. 2022లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు అతడిని పార్టీ నుంచి తొలగించినట్లు కాంగ్రెస్ పేర్కొంది. అప్పటి నుంచి ఆయనతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పార్టీ పేర్కొంది.

## తిరుమలకు వీఐపీలు వచ్చినప్పుడు

# హడావుడి ఉండకూడదు



తిరుపతి: తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీవారి దర్శనానికి వీఐపీలు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదని చెప్పారు. ప్రసాదాల్లో నాణ్యత నిరంతరం కొనసాగాలని అన్నారు. తిరుమలలో ప్రశాంతతకు భంగం కలగకూడదని... కొండపై గోవింద నామస్మరణం తప్ప మరేమీ వినిపించకూడదని చెప్పారు. శ్రీవారిని దర్శించుకున్న భక్తులు సంతృప్తిగా తిరిగి వెళ్లాలని అన్నారు. తిరుమల పవిత్రతను, నమ్మకాన్ని కాపాడేలా టీటీడీ అధికారులు, సిబ్బంది పని చేయాలని చెప్పారు. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని అన్నారు. భవిష్యత్ నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళికలు అవసరమని చెప్పారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతానికి పైగా పెంచాలని అన్నారు. అడవుల విస్తరణకు, సంరక్షణకు ప్రణాళికతో పని చేయాలని చెప్పారు. తిరుమలలోని పద్మావతి అతిథిగృహంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధులు..

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే. తొలి విడుతలో ఏప్రిల్ - జూలై మధ్య.. రెండో విడుతలో ఆగస్టు- నవంబర్.. మూడో విడుతలో డిసెంబర్-మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని.. ఇందు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కేంద్ర సూచించింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాజీవ్ రంజన్ సింగ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, మంత్రి సంజయ్ రాథోడ్ పాల్గొన్నారు.

# వకుళమాత వంటశాల ద్వారా రోజుకు 1.25 లక్షల మందికి ఆహారం

మొదటి పేజి తరువాయి



ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు, మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత క్రమబద్ధీకరణ చేస్తాం. క్యూ లైన్ల నిర్వహణను కూడా రిగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, మేనేజ్ మెంట్ లో కూడా మార్పు వచ్చింది. దీంతో భక్తులు హర్షిస్తున్నారు" అని సీఎం అన్నారు.

భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు

టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం... రాబోయే రోజుల్లో భక్తుల నుండి అభిప్రాయం తీసుకుంటాం. ఇక్కడ అటవీపరంగా జీవ వైవిధ్యానికి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. తిరుమల ఎప్పుడూ భక్తులకు దివ్య క్షేత్రంగా ఉంటుంది. భక్తుల మనోభావాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. దివ్యక్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. లడ్డు ప్రసాదంతో పాటు, అన్నప్రసాదం, ఇతర ప్రసాదాల్లో రాబోయే రోజుల్లో పరీక్షలు ఉంటాయి. నేను నిద్ర లేచిన సమయంలోనైనా, నాకు కష్టం వచ్చిన ప్రతిసారి వెంకటేశ్వరస్వామిని తలచుకుంటాను. తిరుమల కొండపై పని చేసేవారు, కొండకు వచ్చేవారు పవిత్రంగా ఉండాలి. ప్రపంచంలో ఉండే హిందువుల మనోభావాలకు ఈ తిరుమల కేంద్ర బిందువు... ఆ ఎకో సిస్టం కాపాడతాం.

ఆ విషయంలో రాజీ పడేది లేదు

శ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీపడం. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే నాటి పాలకులు పట్టించుకోలేదు. ముడిసరుకుల నుండి, ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయారు చేయలేకపోయారు... దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్ పాక్, వడకు ప్రత్యేకత ఉంది... అని చంద్రబాబు వివరించారు.

# మారనున్న హైదరాబాద్ రూపు రేఖలు..!



హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో మార్పు మార్క్.. మూసీ ప్రక్షాళన ప్రతిష్టాకంగా చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం, కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మానానికి అనమతి ఇస్తూ జీవో జారీ చేసింది. మరోవైపు స్పోర్ట్స్ పాలసీపై కూడా మరింత ఫోకస్ పెంచారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి ఐదు అండర్ పాస్ ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్క్ చుట్టూ రేడియల్ రోడ్ల విస్తరణకు లైన్ క్లియర్ అయింది. కేబీఆర్ పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. కెబిఆర్ పార్క్ ఎంట్రన్స్ నుండి.. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, రోడ్ 45, ఫిలింనగర్, అగ్రసేన్ మహరాజ్ విగ్రహం, బసవతారకం లవైపు అండర్ పాస్ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపడుతారు. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్ల అభివృద్ధి చేపట్టనున్నారు. తొలి దశలో 421 కోట్లతో ప్యాకేజీ-1లో జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్..కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ దగ్గర జంక్షన్లను అభివృద్ధి చేస్తారు. యూసఫ్‌గూడ వైపు నుంచి రోడ్డు నెం.45 జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్లను నిర్మిస్తారు. కేబీఆర్ ఎంట్రెన్స్ ముగ్ధ జంక్షన్ జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వరకు 2 లేన్ల అండర్‌పాస్ నిర్మిస్తారు. పంజాగుట్ట వైపు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మూడు లేన్ల ఫ్లైఓవర్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట వైపు మూడు లేన్ల అండర్ పాస్ ఏర్పాటు చేస్తారు. 405కోట్లతో ప్యాకేజీ-2లో.. రోడ్ నెం.45 జంక్షన్‌ను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో రోడ్ నెంబర్ 45, ఫిల్మ్ నగర్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నెంబర్-45 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ ఫిలింనగర్ జంక్షన్ 1, అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్ నెం.45 జంక్షన్ వరకు 2 లైన్ల అండర్‌పాస్ అభివృద్ధి చేస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు మహారాజా అగ్రసేన్ జంక్షన్ 1. క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ నుంచి ఫిలింనగర్ జంక్షన్ వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి రోడ్ నెంబర్-12 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ 1. కేబీఆర్ పార్కు నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల అండర్ పాస్ అభివృద్ధి చేస్తారు. అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్డు నెంబర్-10 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చేశాయి. ఇన పనుల వేగవంతమే తరువాయి. అండర్ పాస్ ఫ్లై ఓవర్లు ,రేడియల్ రోడ్లతో కేబీఆర్ ఏరియా రూపురేఖలు ఇక మరో లెవల్‌గా మారనున్నాయి.

క్రీడాభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్

మరోవైపు నగరాభివృద్ధి సహా అటు క్రీడాభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రీడా వేదికగా తయారు చేయడం సహా క్రీడాకారులకు మరింత ప్రొత్సాహం అందించాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ పాలసీపై దృష్టిసారించారు సీఎం. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ వర్సిటీ , యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. దక్షిణ కొరియా కోచ్‌లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. చెప్పడమే కాదు స్పోర్ట్స్ పాలసీపై ఫుల్‌గా ఫోకస్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

# కాకా పేదల మనిషి.. ఆయన పేదోళ్ల ధైర్యం..



కాకా సహకారం తీసుకున్నారని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన జయంతిని అధికారికంగా జరపకుండా విస్మరించారని ఆయన మండిపడ్డారు. కాకా పేదల మనిషి.. ఆయన పేదోళ్ల ధైర్యం అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. 80వేల మందికి పైగా నిరుపేదలకు ఇండ్లు ఇప్పించిన ఘనత కాకాదని, ఆనాడు సింగరేణి సంస్థను కాపాడి కార్మికులకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి కాకా అని, జాతీయ స్థాయిలో నెహ్రూ ను చాచా అని పిలిస్తే.. రాష్ట్రంలో గడ్డం వెంకటస్వామిని కాకా అని ప్రజలు ఆప్యాయంగా పిలుచుకుంటారన్నారు. అంతేకాకుండా..'జాతీయ కాంగ్రెస్ కార్యాలయానికి తన ఇంటిని ఇచ్చేసిన కాంగ్రెస్ వాది కాకా.. కాకా ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉంది.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో కాకా కుటుంబ సభ్యుల పాత్ర క్రియాశీలకంగా ఉండాలన్నది పార్టీ ఆలోచన. మూసీ పరివాహక ప్రాంతాలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా.. ప్రభుత్వం మిమ్మల్ని అనాథలను చేయదు.. మీకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిది. మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్ లో ఉన్నవారిని ప్రభుత్వం ఆదుకుంటుంది.. రెచ్చగొట్టే వారి మాటలు నమ్మొద్దు ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతుంది.. ఫామ్ హౌస్ లను కాపాడుకునేందుకు పేదల ముసుగు అడ్డుపెట్టుకునే వారి మాటలు వినొద్దు. ఈ వేదికగా పేదలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా.. మీ మంచి కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు ఆందోళనకు గురికావద్దు మూసీ పరివాహక పేదలను ఆదుకునేందుకు రూ.10వేల కోట్లు ఖర్చు చేయడానికైనా సిద్ధంగా ఉంది.. ఈటెల, కేటీఆర్, హరీష్ కు సూచన చేస్తున్నా.. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను ఎలా ఆదుకుందామో సూచనలు ఇవ్వండి.. మా ప్రభుత్వానికి ఎవరిపై కోపం లేదు.. ప్రజలకు మేలు చేయడమే మా ప్రభుత్వ ఎజెండా.. నరేంద్ర మోదీ సబర్మతీ నదిని అభివృద్ధి చేస్తే చప్పట్లు కొట్టి గొప్పలు చెబుతున్నారు.. మరి సబర్మతిలా మూసీని అభివృద్ధి చేస్తే వచ్చిన ఇబ్బంది ఏమిటి? కాకా స్ఫూర్తితో పేదలకు మెరుగైన వసతులు కల్పిద్దాం.. కేసీఆర్, కేటీఆర్ కు నిజంగా పేదలపై ప్రేమ ఉంటే ఫామ్ హౌస్ లో కొంత భూమిని పేదలకు దానం చేయండి మీరు ఫామ్ హౌజుల్లో జమీందారుల్లా బతుకుతారు పేదలు మాత్రం మూసీ ముంపులో బతకాలా? అవసరమైతే మలక్ పేట్ రేస్ కోర్టును, అంబర్ పేట్ పోలీస్ ఆకాడమీని హైదరాబాద్ బయటకు తరలించి పేదలకు ఇండ్లు కట్టిద్దాం.. పేదోళ్లకు ఏం చేద్దామో ఆలోచన చేద్దాం ముందుకు రండి.. మీ ఆస్తులు ఇవ్వకపోయినా పరవాలేదు.. మీ అనుభవంతో ఏం చేద్దామో చెప్పండి.. అంతే కానీ.. ప్రభుత్వం ఏం చేసినా కాలకేయ ముఠాలా అడ్డుపడటం సరికాదు. ఐదేళ్లలో వాళ్లు చేసిన రుణమాఫీ కేవలం రూ.11వేల కోట్లు.. 8నెలల్లో మేం రూ.18వేల కోట్లు రైతు రుణమాఫీ చేసాం.. దయచేసి రైతులెవరూ రోడ్డెక్కొద్దు.. సమస్య ఉంటే కలెక్టర్ ను కలవండి.. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి రావడం కాదు.. వాళ్లు చర్లపల్లి జైలుకు వెళ్లడం ఖాయం..' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# ఫామ్ హౌస్‌లపై కొనసాగుతున్న రాజకీయ రగడ..

హైదరాబాద్: తెలంగాణలో హైడ్రా హీట్ కొనసాగుతోంది. అధికార పార్టీ నేతల ఫామ్ హౌస్‌లపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తుండటంతో.. కొందరు నేతలు క్లారిటీ ఇచ్చే పనిలో పడ్డారు. మాజీమంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తన ఫామ్ హౌస్ ప్రభుత్వ నిబంధనల మేరకే ఉందన్నారు. ఒకవేళ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నట్లయితే తానే దగ్గరుండి కూల్చివేయిస్తానన్నారు. ఇరవై ఏళ్ల క్రితమే అన్నీ పరిశీలించి, అధికారులతో కూడా చర్చించి ఫామ్ హౌస్ నిర్మించామన్నారు పట్నం మహేందర్ రెడ్డి. ఈ మధ్య సర్వే చేసి బఫర్ జోన్‌లో లేదని అధికారులు నివేదిక ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి తన పేరు తెరపైకి తెచ్చి ఆరోపణలు చేస్తున్నారని, తన ఫామ్‌హౌజ్ రూల్స్‌కు విరుద్ధంగా అక్కడే కూల్చేద్దామన్నారు.

తనకు మినహాయింపులు వద్దని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ

మరోవైపు సీఎం రేవంత్ తన ఫామ్ హౌస్ కూల్చివేత అంశాన్ని ప్రస్తావించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు స్పందించారు. కూల్చివేతల విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతగా తనకు ఎలాంటి మినహాయింపులు వద్దని సీఎం రేవంత్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. సాధారణ పౌరుడి విషయంలో చట్టం ఎలా ఉంటుందో అలాగే వ్యవహరిస్తే చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన, సుందరీకరణను స్వాగతిస్తున్నానని అన్నారు. కొంత మంది నేతలు వారి స్వప్రయోజనాల కోసమే విమర్శలు చేస్తున్నారన్నారు. మూసీ విషయంలో ప్రతిపక్షాలది మొసలి కన్నీరేనని ప్రజలందరికీ తెలుసని లేఖలో ప్రస్తావించారు. అక్రమమైతే తానే దగ్గరుండి కూలుస్తానని చెప్పారు. అధికార పార్టీ నేతలు తమ ఫామ్ హౌస్‌ల విషయంలో ప్రభుత్వానికి, విపక్షాలకు వివరణ ఇస్తుండటంలో.. ఇంకెంతమంది నేతలు ఈ జాబితాలో చేరిపోతారో అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. బీఆర్ఎస్ నేతలు పదే పదే అధికార పార్టీ నేతల ఫామ్ హౌస్‌ల గురించి ప్రస్తావిస్తుండటంతో.. ఈ అంశం మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మనషులనే కాదు.. చివరకు దేవుళ్లను కూడా మోసం చేసిండు..

# రేవంత్‌పై కేటీఆర్ ఆగ్రహం




రంగారెడ్డి : రాష్ట్రంలోని మనషులనే కాదు.. చివరకు దేవుళ్లను కూడా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేసిండని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలోని ప్రతి వర్గాన్ని రేవంత్ మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రూ. 2 లక్షల వరకు రుణాలు తెచ్చుకోండి.. డిసెంబర్ 9న మొదటి సంతకం చేసి రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పిండు. కానీ ఇప్పటి వరకు రుణమాఫీ పూర్తి కాలేదు. రేవంత్ పరిపాలన పది నెలలు నిండేందుకు వచ్చింది.. కానీ రుణమాఫీ పూర్తిగా మాఫీ కాలేదు. సెక్రటేరియట్‌లో ప్రభుత్వ పరిపాలన యంత్రాంగం ఉంటుంది. కానీ సీఎం మాత్రం లంకె బిందెలు ఉంటాయని సెక్రటేరియట్ వెళ్లిండట. ఇలాంటోడు మన ముఖ్యమంత్రి. చివరకు కనిపించిన దేవుడి మీద ఒట్టు పెట్టి.. పంద్రాగస్టు వరకు రుణమాఫీ చేస్తా అన్నాడు. ఏ దేవుడిని విడిచి పెట్టలేదు. మనషులనే కాదు చివరకు దేవుళ్లను కూడా మోసం చేసిండు చిట్టి నాయుడు అని కేటీఆర్ మండిపడ్డారు. కందుకూరులో మనం చేసే లొల్లి దేశానికి తెలియొద్దని రేవంత్ కుర్చీ చేస్తున్నాడు. సీఎం కుర్చీని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తుండు. దొడ్డు వడ్లకు బోనస్ ఇస్తా అన్నాడు. ఇవాళ సన్న వడ్లకు ఇస్తా అంటుండు. రుణమాఫీ, బోనస్, రైతు బంధు పేరుతో మోసం చేసిండు. అటుకాకుండా ఇటుకాకుండా రైతుల పరిస్థితి తయారైంది. రాష్ట్రంలోని ప్రతి వర్గాన్ని రేవంత్ మోసం చేసిండు. ఇంట్లో ఇద్దరికి పెన్షన్ ఇస్తా అన్నాడు. కోడళ్లకు కూడా ఇస్తా అన్నాడు. బతుకమ్మ చీరలు లేనే లేవు. దసరా పండుగ పండుగలా లేదు. ఒకటి కాదు రెండు కాదు.. ఆరు గ్యారెంటీలు నూరు రోజులు.. ఆరున్నరైనా అమలు చేస్తా అన్నాడు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తా అన్నాడు.. ఇప్పుడేమో ఉన్న ఇండ్లను కూలగొడుతున్నాడు అని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## తపస్ చేగుంట మండల నూతన కమిటీ ఎన్నిక



దుబ్బాక ఆర్.సి(గౌతమ్ న్యూస్): మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా రావుల వెంకటేష్( జడ్.పి.హెచ్.ఎస్ చేగుంట ), తంగేళ్లపల్లి కృష్ణమూర్తి.( జడ్.పి.హెచ్.ఎస్ కరీంనగర్ ) ఉపాధ్యక్షులుగా ఎం. శ్రీనివాస్ ( జడ్.పి.హెచ్.ఎస్ వడియారం ) టి.అమరేశ్వరి( ఎం.పి.పి.ఎస్. వడియారం ) ఏ. సంగీత( పి. ఎస్.కసాన్ పల్లి ) కోశాధికారిగా, మేముల శ్రీనివాస్ ( పి.ఎస్. చేగుంట ) కార్యదర్శులుగా జి. రాధ( జడ్.పి.హెచ్.ఎస్ చేగుంట ) ఎస్ బి ఆర్ సరస్వతి ( జడ్.పి.హెచ్.ఎస్ చేగుంట) ఎం. శ్రీలత( పి.ఎస్ వల్లభాపూర్ ) పి.రమేష్ ( పి.ఎస్ గొల్లపల్లి ) పి. సిద్ది రాములు ( జడ్.పి.హెచ్.ఎస్ చందాయి పేట) బి. మంజులత ( జడ్.పి.హెచ్.ఎస్ మక్కరాజ్ పేట) వి.స్వరూప రాణి ( పి.ఎస్ కిష్టాపూర్ ) కార్యవర్గ సభ్యులుగా బి. వనిత( యు. పి.ఎస్ కొండాపూర్ ) ఎం.సంధ్యారాణి ( జడ్.పి.హెచ్.ఎస్ కరీంనగర్ ) బి మాధురి ( పి.ఎస్ వల్లభాపూర్ ) ఎం. నరసింహారెడ్డి ( జడ్.పి.హెచ్.ఎస్ బోనాల ) జి. రేవతి ( ఎం.పి.పిఎస్. అనంతసాగర్ ) ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డిఎల్లం చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, సంఘం యొక్క రాష్ట్ర, జిల్లా, శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు విద్యా రంగానికి అవసరమైన సేవలందిస్తామని వారు అన్నారు.

## ఈటల నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు....

### మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ బుడ్డ భాగ్యరాజ్, డాక్టర్ అప్సర్, గరిగేనర్సింగరావు



మెదక్ (గౌతమ్ న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఈటెల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మండిపడ్డారు. దేశంలో నియంతలు ,శాడిస్టులు, సైకోలు ఎవరో దేశ ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. 25 రోజుల్లో 18 వేలకోట్ల రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డిని సైకో అంటే అన్నం పెట్టే రైతులను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు పట్టం కడుతున్న మోదీని ఏమని పిలవాలో ఈటెల రాజేందర్ చెప్పాలన్నారు. గుజరాత్ సబర్మతి రివర్ ఫ్రంట్ లో ఇండ్లు కోల్పోయిన 1000 కుటుంబాలకు పునరావాసం కల్పించకుండా బిజెపి సర్కార్ గాలికి వదిలేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈటల రాజేందర్ చౌకబారు విమర్శలతో తన స్థాయిని తగ్గించుకోవద్దని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ హితువు పలికారు.

## 8 వ తేదీన బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయండి

### టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు.

ఏటూరునాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఈనెల 8వ తేదీ మంగళవారం నాడు టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సహకారంతో మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సాయంత్రం 4 గంటలకు బతుకమ్మ ఉత్సవాలుప్రారంభమవుతాయని టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మరియు మహిళా విభాగం అధ్యక్షురాలు మేడి చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో జిల్లాలోని మహిళ ఉన్నతాధికారులు, మహిళా అధికారులు మరియు మహిళా ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గుండె పోటుతో ఆర్టీసీ డ్రైవర్ మృతి



సైదాపూర్ మండలం(గౌతమ్ న్యూస్): వే- సైదాపూర్ మండలం దుద్దేనపల్లి గ్రామానికి చెందిన ఠాకూర్ రమేష్ సింగ్ తండ్రి రాధా కిషన్ సింగ్ వయస్సు 46, ఈరోజు విది నిర్వహణలో భాగంగా హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి ఉదయం హైదరాబాద్ వెళ్తుండగా మార్గ మధ్యలో గుండె పోటు రావడంతో, బస్సులో ఉన్న ప్రయాణికులు హాస్పిటల్స్ లో తరలించారు, చికిత్స పొందుతూ మృతి చెందాడు,ఆయనకు భార్య మంజుల, ముగ్గురు కుమార్తెలు అర్చన,అఖిల,అన్విత ఉన్నారు ,ఇటీవల ఆయన పరకాల డిపో నుండి హుజురాబాద్ డిపో లో చేరినారు ,ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు బోరున విలపించారు,ఆర్టీసీ ఉద్యోగులు ,గ్రామ ప్రజలు,సంతాపం తెలిపారు,ఆయన కుటుంబనికి ప్రభుత్వం మరియు ఆర్టీసీ కార్పొరేషన్ నుండి సహాయం చేయాలని విజ్ఞప్తి చేసారు.

## బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం





మల్లాపూర్(గౌతమ్ న్యూస్): మల్లాపూర్ మండల కేంద్రంలో కె ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో మల్లాపూర్ మండల బీసీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం సమావేశంలో జగిత్యాల జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ అడ్వకేట్ పుప్పాల లింబాద్రి గారు మాట్లాడుతూ బీసీల కుల గణన జరపాలని స్థానిక సంస్థల ఎలక్షన్ నుండి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 9న మెట్పల్లిలో నిర్వహించే సత్యాగ్రహ దీక్షలో పార్టీలకతీతంగా బీసీలు అందరూ పాల్గొనాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు మహమ్మద్ రఫీ మాజీ ఎంపీపీ కోరుట్ల రాములు మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గజ్జి గంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు బోయిని హన్మాండ్లు మున్నూరు కాపు సంఘ నాయకులు అడ్వకేట్ నల్ల రాజేందర్ మాజీ ఎంపిటిసి మొరపు గంగరాజం మాజీ ఉప సర్పంచ్ గజ్జి రాజారెడ్డి గజ్జి రమేష్ బొక్కల నాగరాజు పద్మశాలి సంఘ గౌరవాధ్యక్షులు సిరిపురం రవీందర్, గౌడ సంఘ నాయకులు ముద్దం సత్యనారాయణ గౌడ్, శరత్ గౌడ్ రాజేందర్ గౌడ్ లింగస్వామి గౌడ్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు డాక్టర్ ప్రభాకర్ సారుగు దేవయ్య తిప్పజి గంగాధర్ డాక్టర్ రాజేష్ బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు

## భూ నిర్వసితులకు నష్టపరిహారం, ఉద్యోగం ఇవ్వాలి



టేకులపల్లి(గౌతమ్ న్యూస్): టేకులపల్లి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, 2007లో కోయగూడెం ఓసి 2 ఫిట్ 2,3 భూసేకరణ జరిగింది,238 హెక్టార్ల సాగుభూమి కోల్పోయారు, లచ్చగూడెం, కోయగూడెం, దంతెలతండ,కొత్తతండ ,జేత్యతండ గ్రామాలకు చెందిన 101 మంది గిరిజనులు,4గురు గిరిజనేతరులు ఉన్నారాని , మొత్తం 105 మంది రైతులు కి భూమికి నష్టపరిహారం, పునరావాసం ఇవ్వకుండా పంటలను ధ్వంసం చేశారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భూ నిర్వాసితుల సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ పై తిరుగుబాటు చేశారు, ఎకరానికి ఐదు వేల రూపాయల పంట నష్టపరిహారం, గౌరవ హైకోర్టు తీర్పు ప్రకారం 2012 సం,, లో పునరావాసం కల్పించడం జరిగింది, భూమి నష్టపరిహారం కోసం మళ్ళీ 2016లో గౌరవ హైకోర్టు ను ఆశ్రయించామని తెలిపారు,8సం,,ల తర్వాత హైకోర్టు తీర్పు నిర్వాసితుల పక్షాన రావడం సంతోషకరమని తెలిపారు, ఈ కార్యక్రమంలో సింగరేణి భూ నిర్వసితులు, మరియు కార్మిక సంఘాలు పాల్గొన్నాయి

# వనపర్తి ట్రాఫిక్ కు ఎవరు బాధ్యులు!!

### పార్కింగ్ లేకుండా విచ్చలవిడిగా వెలిసిన షాపింగ్ మాల్స్!!
### చోద్యం చూస్తున్న మున్సిపల్, పోలీస్ శాఖ!!
### వనపర్తిలో కార్పొరేట్ గద్దలు!!
### సినిమా నటి నటులకు జేజేలు!!
### ప్రజా సమస్యలు గాలికి!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోనే కాక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లో విద్యాపరంగా వైద్య పరంగా రోజురోజుకు విస్తరించిపోతున్న వనపర్తి జిల్లా కేంద్రంలో ఇటీవల పేద ప్రజలకు అత్యవసరమైన విద్యాసంస్థలు, ఆసుపత్రి, తో




పాటు మరికొన్ని మౌలిక సదుపాయాలు ఎంతో అవసరం కానీ ఈ మధ్యకాలంలో జిల్లా కేంద్రం విస్తరిస్తున్నప్పటికీ గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వనపర్తిలో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా రోడ్డు వెడల్పు పనులు చేయడంలో గత టీఆర్ఎస్ పార్టీ సక్సెస్ అయిందని అలాంటి సందర్భంలో కార్పొరేట్ గద్దలు, జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి పైన విచ్చలవిడిగా షాపింగ్ మాల్స్, వివిధ రూపాలలో వివిధ పద్ధతులలో సినిమాలో నటిస్తున్న నటీనటులకు లక్షల రూపాయలలో బేరం ఆడి గాలం వేసి పార్కింగ్ స్థలాలు లేకుండా షాపింగ్ మాల్స్ నెలకొల్పడం అందుకు ప్రతి రాజకీయ పార్టీ నాయకుడు అధికార పార్టీ నాయకుడు పోలీసులు మున్సిపల్ శాఖ అధికారులు వత్తాసు పలుకుతూ ట్రాఫిక్ నియంత్రణకు విఘాతం కల్పిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు, పదిమందికి చెప్పవలసిన నాయకులు ట్రాఫిక్ విషయంలో పోలీసులు ప్రతినిత్యం కనిపించిన వ్యక్తులను కేసు నమోదు చేయడం కొత్తగా వచ్చిన ట్రాఫిక్ నిబంధనల ప్రకారం భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తున్నారు, కానీ పట్టణంలో ప్రధాన రహదారుల వెంట ఈ మధ్యకాలంలో రెండు మూడు నెలల క్రితం పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ ఏర్పాటుచేసిన యజమానులకు ఎవరు అనుమతి ఇచ్చారని పార్కింగ్



స్థలాలు ఎక్కడ ఉన్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, దీనికి పోలీస్ శాఖ మున్సిపల్ శాఖ సమాధానం చెప్పాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, లేనిపక్షంలో హైకోర్టును ఆశ్రయించక తప్పదని మేధావులు ఈ సందర్భంగా గౌతమ్ దినపత్రిక జర్నలిస్టుకు తమ గోడును విన్నవించుకున్నారు, జిల్లా కేంద్రంలో షాపింగ్ మాల్స్, విద్యాసంస్థలు, వైద్య పరంగా ఆసుపత్రులు ఎంతో అవసరం అయినప్పటికీ పార్కింగ్ స్థలం లేకుండా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అక్రమార్జన కోసం వ్యాపారం కోసం స్వార్థ ప్రయోజనాల కోసం ఇతర ప్రాంతాలకు చెందిన కార్పొరేట్ గద్దలు వనపర్తిలో గద్దలు లాగా తమ తమ వ్యాపారాలను కొనసాగిస్తూ స్థానికంగా ఉన్న కొంతమందిని గుప్పిట్లో పెట్టుకుని మొరిగే కుక్కకు బొక్కేసినట్టు ఈ వ్యాపారస్తులు వనపర్తి లో రోడ్ల పైన నిత్యం ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలలో తమ తమ వ్యాపారాలను ఏ విధంగా ఏర్పాటు చేశారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ట్రాఫిక్ కొత్త నిబంధనలు తెలంగాణ ప్రభుత్వం తెచ్చినప్పటికీ వనపర్తి జిల్లా కేంద్రంలో మాత్రం ట్రాఫిక్ నియమ నిబంధనలు గాలికి వదిలిపెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి, ఇందుకు నిదర్శనం ఇటీవల వెలసిన షాపింగ్ మాల్స్ ప్రారంభోత్సవంలో పాల్గొంటున్న ప్రజాప్రతినిధులు, రాజకీయవేతలు, చూస్తూ మౌనంగా పోలీస్ శాఖ నిద్ర వ్యవస్థలో పనిచేస్తుందని ప్రజలు అంటున్నారు, ఇప్పటికైనా ప్రజా సమస్యలను గాలికి వదిలిపెట్టకుండా







ముఖ్యమంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటు ధరలో కూడు, గూడు ,గుడ్డ కల్పించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం నిజమైన ప్రభుత్వం అప్పుడే ప్రజల్లో విశ్వాసం ఉంటుందని ప్రజలంటున్నారు, కాయ కష్టం చేసుకుని జీవిస్తున్న పేద ప్రజల కష్టాలను విస్మరించి తమ తమ స్వార్థ ప్రజలను కోసం తమ తమ దుస్తులను విలువైన వస్తువులను కొనుగోలు చేయడం కొంతమందికి అవసరం ఉన్నప్పటికీ పేద ప్రజల సంగతి కూడా గుర్తుపెట్టుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు, ఎప్పుడు వస్తుందో తెలవదు కానీ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కూడా ఈ దేశంలో దౌర్భాగ్య స్థితి నెలకొన్నది ఒక్కసారి గ్రామీణ ప్రాంతాలలోని తల్లి తండ్రి లేని పిల్లలను తినడానికి తిండి లేని పిల్లలను ప్రతి ఒక్కరు పరిశీలించి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని అప్పుడే నిజాయితీ నిబద్ధత బయటపడుతుందని ప్రజలంటున్నారు, పేదవాడు పేద గానే ఉన్నాడు ధనవంతుడు ధనవంతుడై కుబేరుడైపోతున్నాడు ఇది నిజం కాదా పేద ప్రజల పట్ల మీకెందుకు చిన్న చూపు ప్రతి ఒక్కరు దీని పైన స్పందించాలని ప్రజలు కోరుతున్నారు,

# పంజా విసురుతున్న దోమలు..

### ఏజెన్సీలో జ్వరాలు...
### పట్టించుకోని అధికారులు..
### దోమల నివారణ చర్యలు శూన్యం..
### కనపడని సంబంధిత అధికారుల జాడ

పోలవరం(గౌతమ్ న్యూస్): బుట్టాయగూడెం : ఏజెన్సీ ప్రాంతంలో జరాలతో ప్రజలు మంచాన పడుతుంటే మరోపక్క దోమలు మనుషులను అతలాకుతలం చేసి మూలన పాడేస్తున్నాయి. మారుమూల ప్రాంతంలోని చాలామంది దోమ కాటుతో రోగాల బారినపడి మంచం ఎక్కుతున్నారు.. దోమలు చూస్తే చిన్నవి రోగాలు పెద్దవై నిద్ర లేకుండా చేస్తున్నాయి. ఇప్పటికే చాలామంది దోమ కాటుకు గురై మలేరియా టైఫాయిడ్ బారినపడి ఆసుపత్రి పాలవుతున్నారు. మలాథిన్ స్ప్రింగ్ పనులు చేసి దోమలను అరికట్టవలసిన అధికారులు పట్టించుకోవడంలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు మురికి కాలువలు డ్రైనేజీలో నీళ్లు నిలువ ఉండడం గ్రామాల్లోని చాలా చోట్ల మురికి గుంటల్లో నీరు నిల్వ ఉండటంతో దోమల బెడద ఎక్కువై ప్రజలకు కంటిమీద కునుకు లేకుండాపోతుంది. దోమల నివారణకు చర్యలు తీసుకోకపోవడంతో దోమలు తమ సంతతిని ఉత్పత్తి చేసుకొని మనుషులపై దండయాత్ర చేయడం మొదలు పెడుతున్నాయి. సాయంత్రం ఆరు గంటలవుతుందంటే ప్రజలు భయంతో ఇళ్లల్లోకి పరుగులు తీస్తున్నారు. దోమల బిళ్ళలు వెలిగించుకోవడం ఆల్ అవుట్ లు,



బ్యాట్లతో కొట్టుకోవడం దోమతెరలు కట్టుకొని రకరకాల జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ వదల బొమ్మాలి వదల అంటున్నాయి. గతంలో వర్షాకాలం సమీపిస్తుండగానే గ్రామాల్లో స్ప్రింగ్ పనులు చేపట్టి దోమల నివారణకు చర్యలు చేపట్టేవారు. డ్రైనేజీల్లో మురికిగుంటలో స్ప్రేయింగ్ చేసి గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించేవారు. మారుమూల ప్రాంతాల్లోని గ్రామాల్లో గాని మండల కేంద్రంలో గాని మలేరియా అధికార సిబ్బంది ఎక్కడ కూడా స్ప్రేయింగ్ పనులు చేపట్టలేదని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత అధికార సిబ్బంది నిర్లక్ష్యం వల్లే దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడి మంచాలు ఎక్కవలసిన పరిస్థితి ఏర్పడుతుందని విమర్శిస్తున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దోమలపై దండయాత్ర నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు కృషి చేశారని గుర్తు చేసుకుంటున్నారు. తరువాత అధికార సిబ్బంది పట్టించుకున్న పాపానికి పోలేదు. పరిసరాలు పరిశుభ్రతపై మలేరియా అధికార సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి . సంబంధిత అధికార సిబ్బంది ఎక్కడ పనిచేసిన దాకలాలే కనపడటం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

# నాయన పల్లె మైసమ్మ ఆలయంలో వ్యాపారస్తుల దోపిడి!!

### చోద్యం చూస్తున్న దేవదాయ శాఖ!!
### నిలువు దోపిడీ అరికట్టండి!!
### భక్తుల గగ్గోలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో పెద్ద కొత్తపల్లి మండలం నాయన పల్లి గ్రామ సమీపంలో వెలిసిన నాయన పల్లె మైసమ్మ దేవస్థానంలో భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారని వివిధ ప్రాంతాలను వచ్చిన భక్తులు గగ్గోలు పెడుతున్నారు, తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన మైసమ్మ ఆలయాలలో ఒకటిగా చెప్పుకోదగ్గ నాయన పల్లె మైసమ్మ నాగర్ కర్నూలు జిల్లా పెద్ద కొత్తపల్లి మండలానికి పది కిలోమీటర్ల దూరంలో నాయన పల్లి (చిన్న కార్వాముల) చిన్న కొత్తపల్లి గ్రామాల మధ్య పూర్వం వ్యవసాయ పొలంలో వెలిసిన మైసమ్మ ఇప్పటికి రాష్ట్రంలోనే మిగతా ఆలయాల



తో పాటు పేరు ప్రతిష్టలు పొందిన దేవతగా భక్తులు ప్రగాఢ విశ్వాసం నమ్మకం కోరిన కోరికలు తీర్చే దేవతగా మైసమ్మ దర్శనానికి ప్రతి ఆదివారం వేల సంఖ్యలో తండోపతండాలుగా తరలివస్తుంటారు, ఇలాంటి మైసమ్మ ఆలయం ఇటీవల కాలంలోనే దేవాదాయ శాఖలో విలీనమైంది, దేవాదాయ శాఖ కంటే ముందే నాయన పల్లె మైసమ్మ దర్శనం కోసం ప్రతి ఆదివారం తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ముఖ్యంగా కర్ణాటక, రాయలసీమ, జిల్లాల నుంచి కూడా మైసమ్మ దర్శనానికి భక్తులు తరలి వస్తుంటారు, అయినా కాలం మారిన ప్రభుత్వాలు మారిన నాయనపల్లె మైసమ్మ జాతరలో భక్తులను వ్యాపారస్తులు నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, ఏ చిన్న వస్తువు తీసుకున్న ఆకాశానంటే విధంగా ధరలు విపరీతంగా పెంచి దోపిడీ చేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు, దైవ దర్శనానికి ఎన్నో కష్టాలు పడి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోతున్నారని దేవాదాయ శాఖలో విలీనమైన కూడా ప్రభుత్వం ఆదాయం పైన ఉన్న శ్రద్ధ ఓపిక భక్తులపైన ఎందుకు లేదని ఈ గ్రామాల ప్రజలు భక్తులు ఆరోపిస్తున్నారు, మైసమ్మ తల్లికి నైవేద్యంగా సమర్పించే ప్రతి వస్తువుతో పాటు మైసమ్మ ముక్కుపుడకలు, కండ్లు, చివరకు వంట చేసుకునే సామాగ్రి కూడా ఆకాశాన్ని అంటే విధంగా ధరలు పెంచి నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని భక్తుల ఆరోపిస్తున్నారు, ఇటీవల హిందూ దేవాలయాల పట్ల జరుగుతున్న కక్షపూరితమైన చర్యను ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం నిలువెత్తు సాక్ష్యం అని ప్రజలు అంటున్నారు, ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడినప్పటికీ రాష్ట్రంలోని మిగతా ఆలయాలలో కూడా సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు ముందు చూపు లేకుండా పనిచేస్తున్నారని విశ్వహిందూ పరిషత్ బహిరంగంగా విమర్శిస్తుంది, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని నాయన పల్లె మైసమ్మ దగ్గర భక్తులు దోపిడీకి గురైన పట్టించుకునే నాధుడే లేదని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటికైనా ఎంతో ప్రసిద్ధి పొందిన నాయన పల్లె మైసమ్మ దేవస్థానంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా భక్తులకు సరైన వసతులతో పాటు వ్యాపారస్తుల దోపిడిని అరికట్టాలని భక్తులు కోరుతున్నారు, ఈ విషయంలో దేవాదాయ పాలకమండలి దేవదాయ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు కోరుతున్నారు,



## నేడు జరిగే ప్రజావాణిలో
## ఉన్నత అధికారులు సకాలంలో హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : నేడు అనగా 07వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## సింగరేణి కార్మికులకు మద్దతుగా బీఆర్ఎస్ పోరుబాట



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి నికర లాభాల్లో 33% వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ – తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులకు మద్దతుగా ఈరోజు, తేదీ 6.10.24 (ఆదివారం), గోదావరిఖని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిరసన దీక్ష చేస్తున్న శిబిరంపై రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాము. 2024వ సంవత్సరంలో 4,701 కోట్ల రూపాయలు వాస్తవ లాభం రాగా రాష్ట్ర ప్రభుత్వము మరియు ఏఐయుటిసి, ఐఎన్టియుసి యూనియన్లు 2,412కోట్ల రూపాయలు లాభాలు మాత్రమే వచ్చాయని 33% చెల్లిస్తామని చెప్పడంతో, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణిలో వచ్చిన వాస్తవా లాభాలు నుండి కార్మికులకు పంచాలని ఈరోజు నిరసన దీక్ష చేయడం జరిగింది. వాస్తవ లాభాలను తక్కువ చేసి యూనియన్లు వేసిన కరపత్రం కాకుండా సింగరేణి 2022, 2023 మరియు2023, 2024 ఆడిట్ రిపోర్ట్ ను బహిర్గతం చేయాలని యూనియన్లను డిమాండ్ చేస్తున్నాము. ఈ సందర్భంగా కార్పొరేటు మరియు కొత్తగూడెం ఏరియా నుంచి నిరసన తెలిపినారు.ఈ కార్యక్రమానికి సంయుక్త కార్యదర్శి వాసికర్ల కిరణ్ కుమార్,సెంట్రల్ కమిటీ రాసూరి శంకర్, పి వి కె 5 పిట్ కార్యదర్శి నమిల్ల వెంకటేశ్వర్లు, సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కార్పొరేట్ పిట్ కార్యదర్శి మోయ సూర్యనారాయణ, కిష్టారం బ్రాంచ్ కార్యదర్శి కొమరవెల్లి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా
## చిలుమల సుహాసిని రెడ్డి నియామకం పై హర్షం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త.



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర నాయకురాలు అయిన చిలుమల సుహాసిని రెడ్డి గారిని జిల్లా గ్రంథాలయ సంస్థ చెర్మెన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల మండల పార్టీ సీనియర్ నాయకులు పి. నవీన్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు . ఈ నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి , కాంగ్రెస్ టైగర్ హనుమంతన్న గారికి , నియోజవర్గం ఇంచార్జ్ ఆవుల రాజ రెడ్డి , గారికి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పోరాట పటిమగల సుహాసిని రెడ్డి గారి హయాంలో పార్టీ మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘన్స్ మీయగుడా లో ఇంటి ముందు డుకుంటున్న
## పాప పై వీధి కుక్కలు దాడి



శంషాబాద్ (గౌతమ్ న్యూస్): శంషాబాద్ మండల్ ఘాన్సి మీద గుడా గ్రామ పంచాయతీ పరిధిలోని తండ్రి నీరటి రాజు కూతురు అక్షిత పై వీధి కుక్కలు దాడి చేశాయి వీధి కుక్కలు చిన్నారిపై దాడులు చేస్తూ తీవ్ర గాయపరుస్తున్నాయి దొరికిన వాళ్లను దొరికినట్లు కరుస్తూ ఆసుపత్రులు పాలు చేస్తున్నాయి. వీధుల్లో స్వైర విహారం చేస్తూ కుక్కల తో జనం ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే భయపడుతున్నారు ముఖ్యంగా వీధి కుక్కలు చిన్నపిల్లలు ప్రాణాలు తీస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. బాలిక పై ఒక్కసారిగా కుక్కలు అటాక్ చేశాయి పాప కేకలు విన్న స్థానికులు తరిమెందుకు ప్రయత్నించారు .కుక్కలను కొట్టి అక్కడ నుంచి తరిమేశారు. బడికి వెళ్లే పిల్లలను బయటకి పంపాలంటే తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు ఉన్నాయి తల్లి దండ్రుల్లు ఆందోళన వ్యక్తం చేశారు. కుక్కల బెడదతో కంటిమీద కొనుకు దూరమైందని స్థానికులు ఆవేదనం వ్యక్తం చేస్తున్నారు అధికారులు వీధి కుక్కలపై చర్యలు తీసుకోవాలని ప్రజల విలువైన ప్రాణాలను కాపాడాలని చిలుకమార్రి మహేందర్ ముదిరాజ్ మరియు స్థానికులు కోరుతున్నారు



## శ్రీ కోదండ రామాలయంలో
## దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత కి శాస్త్రుల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం కీ. శే. పైనం శ్రీనివాస్ జ్ఞాపకార్థం వాళ్ళ కుమారుడు పైనం నందు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ రాజుపేట పద్మా వెంకటేష్ పైన యాదగిరి మాజీ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ధార్మిక సభ్యత నమోదు కార్యక్రమం



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ పార్టీ జిల్లా ఆఫీసులో ధార్మిక సెల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర ధార్మిక సెల్ రాష్ట జాయింట్ సెక్రటరీ ప్రసాద్ తివారీ జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, హాథిరామ్, బావాజీ సేనా తెలంగాణా ఇన్చార్జి వి . హథిరామ్ నాయక్ టేకులపల్లి మండల బీజేపీ నాయకులు ఎండోమెంట్ సెల్ సభ్యత్వం అత్యధికంగా చేయాలని హిందూ దేవాలయాలను ధర్మాన్ని కాపాడాలని తెలియజేశారు. ప్రపంచంలో అత్యంత గొప్ప ధర్మం హిందూ ధర్మం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుమలపురం సత్యనారాయణ, శ్రీధర్, రాంజీ మహిళలు, రాజ్య లక్ష్మి, తదితరులను పాల్గొన్నారు.

# కాలినడకన గ్రామానికి కూనంనేని

గంద్రబంధం గిరిజన పల్లె సందర్శన.
గ్రామస్థులతో భేటీ..సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలంలో రెండు కిలోమీటర్ల మేర కాలినడకన..మరో రెండు కిలోమీటర్లు ట్రాక్టరుపై ప్రయాణించి గంద్రబంధం గ్రామాన్ని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేరుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చింతకుంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గంద్రబంధం గ్రామం మారుమూల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి భర్త తాటి రాధమ్మ భర్త సీనియర్ కార్యకర్త తాటి వెంకటేశ్వర్లు ఇటీవలే మృతి చెందారు. అతని సంస్మరణ సభ హాజరైన కూనంనేని కుటుంబ సభ్యులను ఓదార్చరు. అనంతరం గ్రామస్థులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గంద్రబంధం గ్రామం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో తిరోగమిస్తోందని, గ్రామస్థుల గోడు పాటించుకోలేదని, గంద్రబంధం అని ఒక గ్రామం ఉందన్న విషయాన్ని విస్మరించి నిర్లక్ష్యం చేశారన్నారు. కిన్నెరసాని రెండు వాగులకు మధ్యలో గ్రామం ఉండటం వలన ప్రతియేటా గ్రామం ముంపుకు గురవుతోందని, ఈ గ్రామాన్ని చింతకుంటకు సమీపంలోపి తరలించేందుకు చర్యలు చేపట్టాడతామన్నారు. ముంపు సమస్యను అక్కడినుంచి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామం తరలింపు వరకు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తాన్నానను. అయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు దీటి లక్ష్మీపతి, జలీల్ పాషా, కంటెం సత్యనారాయణ, దేవరగట్ల రాంబాబు, జోగా రాజబాబు, లక్ష్మి నారాయణ, రాంబాబు, గ్రామస్తులు పున్నారు.



## హైదరాబాద్ లో ఘనంగా గ్లోబల్ గోర్ ప్రొఫెషనల్స్ మహాసభ

మానుకోట జిల్లా /హైదరాబాద్ /(గౌతమ్ న్యూస్): హైదరాబాద్లో గ్లోబల్ గోర్ ప్రొఫెషనల్స్ మహాసభలో నిరుద్యోగ యువత అభివృద్ధికి మద్దతుగా ప్రొఫెషనల్ నెట్వర్కింగ్ వేదిక–గోర్ బంజారా సమాజానికి ఉద్యోగావకాశాలు, మెంటోరింగ్ అందించే జీజీజే కార్యక్రమం. గ్లోబల్ గోర్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహాసభ ప్రొఫెషనల్ నెట్వర్కింగ్, ఇండస్ట్రీ ట్రెండ్స్, కమ్యూనిటీ నిమగ్నతను పెంపొందించేందుకు ఒక ముఖ్యమైన వేదికగా నిలిచింది. గోర్ బంజారా నిరుద్యోగులకు గ్లోబల్ గోర్ ప్రొఫెషనల్స్ చేయూత ద్వారా, యువత అన్ని రంగాల్లో అభివృద్ధిని పొందాలి అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. జీజీజె (గ్లోబల్ గోర్ జాబ్స్) గోర్ బంజారా సమాజానికి చెందిన ప్రొఫెషనల్స్ కోసం రూపొందించబడిన ఒక ప్రపంచస్థాయి వేదిక. ఇందులో, ఐటీ, ఇంజినీరింగ్, పరిశోధన, మేనేజ్మెంట్, స్టార్టప్స్ వంటి విభాగాల్లో ప్రొఫెషనల్ కెరీర్లను అభివృద్ధి చేయడానికి మార్గదర్శకత్వం, మెంటోరింగ్ అందించబడుతుంది. ఈ వేదిక ద్వారా ఉద్యోగ నియామకాలు, కెరీర్ మార్పులు, విదేశీ విద్య, వీసా సహాయం వంటి అంశాల్లో సహాయపడే ప్రణాళికలను విస్తరించడం ద్వారా, గోర్ బంజారా సమాజానికి ఒక బలమైన నెట్వర్క్ ఏర్పడుతుంది. ఈ నెట్వర్క్ ద్వారా పరస్పర అభివృద్ధి సాధించడమే మా లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిటి నాయిక్ ఐపీఎస్ (ఎడీజీపీ రిటైర్డ్) మాట్లాడుతూ, 500 మందికి పైగా కార్పొరేట్ ఉద్యోగులు, బిజినెస్మెన్, నిరుద్యోగులు ఈ ఈవెంట్లో పాల్గొనడం గోర్ సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత నిర్వహించాలన్న సూచనతో పాటు, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గుగులోతు లక్ష్మణ్ ఐపీఎస్ మరియు టీంను అభినందించారు. గుగులోత్ లక్ష్మణ్ ఐపీఎస్ మాట్లాడుతూ, మన టీమ్తో కలిసి యువతకు మెంటోరింగ్, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరం అని చెప్పారు. 30 మంది ప్రొఫెషనల్స్ టెక్నికల్ టాక్స్ నిర్వహించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు ప్లాన్ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన ప్రముఖ సభ్యులు డాక్టర్ డీ.టి. నాయిక్ ఐపీఎస్ (ఎడీజీపీ రిటైర్డ్), బాలా నాయిక్ ఐఆర్ఎస్ (సీసీఐటి రిటైర్డ్),



ఆర్. లక్ష్మణ నాయిక్ ఐఆర్ఎస్ (పీసీఐటి రిటైర్డ్), వెంకన్న బడవత్ (ఐఆర్టిఎస్ ఎస్సిఆర్ హైదరాబాద్), గుగులోతు శంకర్ నాయిక్ (చీఫ్ ఇంజనీర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్), డా. అమర్ సింగ్ నాయిక్ (అడిషనల్ డైరెక్టర్ హెల్త్), హమ్ము నాయిక్ (జిఎం, ఐడిబిఐ బ్యాంక్), పూర్ణా మలవత్ (మౌంటైనీర్, గిన్నిస్ రికార్డ్ హెూల్డర్), డా. రాజ్ కుమార్ జాదవ్ (లైవ్ ప్రెసిడెంట్), సుశీలా రాథోడ్ (గాయకురాలు), రవీందర్ నాయిక్ (ఐటీ ఇన్స్పెక్టర్), యశ్వంత్ మౌంటైనీర్, జీజీజె ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు గుగులోతు లక్ష్మణ్ ఐపీఎస్ (ఐజీపీ, కేరళ క్యాడర్), ముడావత్ మోహన్ (సైంటిస్ట్, టెలికాం, వ్యవస్థాపకులు – నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్), తేజవత్ జగదీష్ (ఐఐటీ మద్రాస్), వంశీ కృష్ణ (ఐఐమ్ రాంచి), జాటోత్ జయకృష్ణ (ఆర్–డి ఇంజనీర్), బానోత్ నరేష్ (ఎస్డిఇ), ప్రసాద్, శ్రీకాంత్ , ఎం. శ్రీధర్ చౌహాన్ (ఫౌండర్ – అగ్నా డిజైన్ స్టూడియో), ప్రదీప్ కుమార్ (హెడ్ ఆపరేషన్స్, ధ్రువ్ టెక్నాలజీస్),

**సాంస్కృతిక కార్యక్రమాలు:**

సంగీత బృందం – రాహుల్ వడత్యా, యాకూబ్ నాయిక్, చిటపట కరుణాకర్, నాగేందర్ రాథోడ్, మోనికా, అశ్విని రాథోడ్, సుశీలా రాథోడ్, మరియు బృందం ఘనంగా వివిధ పాటలతో వినోదాన్ని అందించారు.

# పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడదాం

ఇజ్రాయిల్ దుశ్చర్యలను భారతసమాజం కండించాలి.
వామపక్షాల సమావేశంలో వామపక్షాల జిల్లా నేతలు.
రేపు జిల్లాకేంద్రంలో నిరసన కార్యక్రమానికి నిర్ణయం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : పాలస్తీనా ప్రజలకు అండగా, ఇజ్రాయిల్ దుశ్చర్యలను భారత సమాజం ముక్తకంఠంతో కండించాలని సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల జిల్లా నేతలు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు ఆదివారం జరిగిన వామపక్షాల సంయుక్త సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై మారణహెూమం రోజురోజుకు తీవ్రతరమవుతోందని, ఏడాదిగా వందలాదిమంది పాలస్తీనా ప్రజలు మృతవాత పడుతున్నారని అన్నారు. అంతర్జాతీయ చట్టాలు, మానవతా పరిస్థితులను పూర్తిగా విస్మరించడంతో ఇజ్రాయిల్ రాజ్య హింసం విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విస్తరణవాద స్వభావాన్ని సంతరించుకున్న ఈ దాడులను కండించాలని, పాలస్తీనాలో న్యాయం కోసం పోరాటానికి ప్రపంచ దేశాలు అవిశ్రాంతంగా అలుపెరగని పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, ఇతర ప్రగతిశీల వ్యక్తులు, సంఘాలు సంఘీభావం తెలపాలని కోరారు. కేంద్రప్రభుత్వం ఈ వివాదంపై స్పష్టమైన ప్రకటన చేసి పాలస్తీనాలో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలకోరారు. వామపక్షాల జాతీయ కమిటీలు, సమితీల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. వామపక్షాల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఎమ్మెల్ చంద్రన్నవర్గం జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, మాస్ లైన్ జిల్లా నాయకులు పి సతీష్, న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వర్ రావు సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో వామపక్షాల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వంగ వెంకట్, భూక్యా రమేష్, మోతుకూరి మల్లికార్జునరావు, కె రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సుందర దేవి అవతారమెత్తిన దుర్గాదేవి



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలో పలు గ్రామపంచాయతీలో ఆదివారం కనకదుర్గ దేవి శరణవరాత్రి మహెూత్సవము లు భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుంటూ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు కోదండ రామాలయంలో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గదేవి మాత కి పూజారి చక్రి ఆదివారం 4 వ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారమెత్తిన దుర్గాదేవికి పట్టు వస్త్రాలు, అలంకరణ,ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించారు అమ్మవారికి దాత గజ్జల రజిత రామ్ మోహన్ దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా దాతకు ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు

## ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు గా మహమ్మద్ రబ్ నేడు పదవి బాధ్యతలు



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): జగిత్యాల జిల్లా మెట్ పెల్లి పట్టణ నూర్ భాషా ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు గా మహమ్మద్ రబ్ నేడు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముస్తాఫా హాజరై ఘనంగా సన్మానం చేయడం జరిగింది , ఉపాధ్యక్షులు ఇమామ్ సాబ్, కోశాధికారి మహమ్మద్ రహీమ్, జమాల్, అబ్దుల్ మాజీద్, రాజ్ మహమ్మద్, మహమ్మద్ ఖాజా, తాజోద్దీన్ వాలింటర్, వెంపేట కరీం, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కింగ్స్ యాత్ ఆధ్వర్యంలో ఓబన్న వర్ధంతి





మల్లపూర్ **(గౌతమ్ న్యూస్):** మల్లపూర్ మండలం పాత దంరాజ్ పల్లి వడ్డెర ఓబన్న విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన వడ్డే రాజులు మాట్లాడుతూ వడ్డెరల ముద్దుబిడ్డ, రేనాటి వీరుడు తొలి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చిరస్మరణీయుడని బ్రిటిష్ ప్రభుత్వ నిరంకు పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన గొప్ప వ్యక్తి. స్వాతంత్ర్య పోరాటంలో రేనాటి ప్రాంతంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి అంగరక్షకుడిగా, సైన్యాధ్యక్షుడుగా ఓబన్న విరోచత పోరాటం , ఆయన సేవలు ఎనలేనివి. స్వాతంత్ర్య సమరయోధుడుబివడ్డే ఓబన్న గారికి కోవ్వొత్తులతోబినివాళులుబిఆర్పిచడంబిజరిగింది..

## రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర ఓబన్న సేవలు గుర్తించాలి

### కొల్చారం వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపేటి రాజు



మెదక్**(గౌతమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర ఓబన్న సేవలు గుర్తించి, ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్ కోరినట్లు కొల్చారం మండలం వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపేటి రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జగద్గిరిగుట్టలో వడ్డేర సంఘం సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య, స్థానిక కార్పోరేటర్ దండుగుల జగన్ తో పాటు కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షులు జరిపేటి రాజు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరుపేటి జైపాల్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సమకాలీనుడని, దేశ స్వాతంత్రం కొరకు తిరుగులేని పోరాటం చేసిన యోధుడని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు రాజీలేని పోరాటం చేసిన ధీరుడు అన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ మీద వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు కొమ్ము రాజుల శేఖర్, రాష్ట్ర సెక్రెటరీ శివరాత్రి వెంకటేష్, రాష్ట్ర కార్మిక శాఖ నాయకులు కొమ్మరాజల శ్రీనివాస్, కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షులు జరిపేటి రాజు, నాయకులు భాగయ్య, శేఖర్, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ శాసనసభ్యుడు డాక్టర్ మురళి నాయక్ జన్మదిన సందర్భంగా దుర్గమ్మ దగ్గర ప్రత్యేకమైన పూజలు



**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ శాసనసభ్యుడు డాక్టర్ మురళి నాయక్ గారు జన్మదిన సందర్భంగా లెనిన్ కాలనీలో మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ మారేని. వెంకన్న గారు, మారేని. కిరణ్ గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గణపురం. అంజయ్య గారు. ఈరోజు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ గారికి దుర్గమ్మ దగ్గర ప్రత్యేకమైన పూజలు చేయించి. శాలువులతో సత్కరించి ఘనంగా జరుపుకున్నారు. మహబూబాద్ మున్సిపల్ చైర్మన్ మారని. వెంకన్నగారు మాట్లాడుతూ మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ గారిని నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఆ భగవంతుడు చల్లని దీవెనలు అందించాలని .ఆ దుర్గమ్మ దేవత ఆశీస్సులు ఎల్లవేళలా ఆ కుటుంబానికి ఉండాలని కోరుకున్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం







**(గౌతమ్ న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు 24వ వార్డులో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ గౌరవ శ్రీ తక్కెళ్ళ పల్లి రవీందర్ రావు గారు మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి గారు మరియు మున్సిపల్ కౌన్సిలర్లు

## పుంగనూరుకు వైఎస్ జగన్.. కూటమి సర్కార్‌కు టెన్షన్: వరుదు కళ్యాణి

విశాఖపట్నం: ఏపీలో వంద రోజుల కూటమి పాలనలో ప్రతీరోజు మహిళల హత్యలు, హత్యాచారాలే జరుగుతున్నాయన్నారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.దఇదే సమయంలో పుంగనూరుకు వైఎస్ జగన్ వెళ్తున్నారని తెలిసి హోంమంత్రి అనిత ఈరోజు బాలిక కుటుంబాన్ని పరామర్శించారని చెప్పారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆదివారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..'పుంగనూరులో ముస్లిం బాలిక హత్య జరిగి వారం రోజులు అవుతున్న ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదు. వైఎస్ జగన్ పుంగనూరు వెళ్తున్నారని తెలియడంతో ఈరోజు మాత్రం హోంమంత్రి అనిత పుంగనూరు వెళ్లి బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. హత్య జరిగిన వారం రోజులు గడిచినా.. ఇన్ని రోజులు చంద్రబాబు, మంత్రులు ఏం చేశారు?. ఆగమేఘాల మీద ఇప్పుడు ఎందుకు వెళ్లారు?. వైఎస్ జగన్ బాలిక కుటుంబాన్ని పరామర్శిస్తున్నారని తెలిసి మంత్రులు రాజకీయం చేస్తున్నారు. హోంమంత్రి అనిత పక్క నియోజకవర్గంలో మైనర్ బాలికను అత్యంత కిరాతకంగా చంపితే ఎందుకు పరామర్శించలేదు. గుడ్లవల్లేరు దారుణ ఘటనలో విద్యార్థులకు ఎందుకు ధైర్యం చెప్పలేకపోయారు. రాష్ట్రంలో కూటమి వంద రోజుల పాలనలో రోజూ మహిళలపై హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయి. పోలీసు వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మహిళల కోసం వైఎస్ జగన్ దిశా చట్టాన్ని, యాప్ ఏర్పాటు చేశారు' అని తెలిపారు.

# ఎమ్మెల్యే మురళి నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ









మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మానుకోట ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని రక్తదానం చేసిన చిలువేరు సమ్మి గౌడ్. ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళీనాయక్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఎమ్మెల్యే మురళి నాయక్







కి గజమాల వేసి శాలువాతో సత్కరించి,ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని,వారు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నతమైన పదవులను అవరోధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మురళి నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మురళి నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదానం శిబిరంలో సమ్మయ్య గౌడ్, గోపాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్, గాజుల రవి, గోపాల శ్రీనివాస్ రెడ్డి, కొండేటి కళాధర్, పబ్బతి సారంగం, వాంకుడోత్ రాజా, పబ్బతి ప్రశాంత్ గౌడ్, భాను, పూస క్రాంతి, అనీల్, ప్రశాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు. మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పీఆర్టియుటిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, పిఆర్టియు నాయకులు టి. మురళీధర్ స్వామి,జి. హల్యా నాయక్, కే వెంకట్ రెడ్డి, వీరన్న, కె. నాగరాజు ఉన్నారు. మహబూబాద్ పట్టణ కేంద్రంలో 13వ వార్డులో డిసిసి అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డాక్టర్ భూక్యా మురళి నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన స్థానిక వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న, టిపిసిసి ఓబీసీ స్టేట్ జెయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాస్, లక్ష్మయ్య, రాజు, ఉప్పలయ్య కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు.



అదేవిదంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి, జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, జీలుకరా యాలాద్రి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు విజయలక్ష్మి, లాకావత్ పద్మాబాయి, లక్ష్మి, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు గణపురం అంజయ్య, పింద్రాల రాందాస్, ఉమ్మడి పర్వతగిరి గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ భూక్యా రామచంద్రనాయక్, సోమ్లా తండ మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, తాళ్లపూసపల్లి మాజీ సర్పంచ్ నారేటి కొమురయ్య, యుగంధర్, నరేష్, జిలుగుల భాస్కర్, సాయి, మురళి, రవికుమార్, రవీందర్, ఖలీల్, ఫిరోజ్, ఫయాజ్, యూసబ్, అజహార్ మహమ్మద్, జిలకర యాలాద్రి, సతీష్ యాదవ్, రవీందర్ నాయక్, రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు అజ్మీర సురేష్ నాయక్, ఎన్ఎస్యూఐ, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఎదుటి మనిషికి చెప్పేటందుకే



నీతులు, ధర్మాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఏదైనా సరే ఇతరులకు చెప్పటానికి, బోధించటానికి ఉంటాయి. తాము ఆచరించటం ప్రారంభించ గానే చాలా కష్టంగా మారతాయి. అందుకే మన సినీ కవి ఏనాడో చెప్పాడు 'ఎదుటి మనిషికి చెప్పేటందుకే నీతులు ఉన్నాయి' అని. మనకో ఉటంకింపూ ఉంది. హరిదాసుగారు, వారి కథా సందర్భంగా ఉల్లి తినడం వల్ల కలిగే అనర్థాలను ఏకరువు పెట్టి దానిని విసర్జించాలని చెప్పాడట. ఇంటికి వెళ్ళి భోజనం చేస్తున్నపుడు భార్య ఉల్లి లేకుండా చేసిన పాకాన్నీ వడ్డిస్తే, ఇదేమిటీ? అని ప్రశ్నించి, ఓసి పిచ్చిదానా! ఉల్లి గురించి ప్రేక్షకులకు చెప్పానే కానీ, నాకు వద్దన్నానా? అని తిట్టి పారేశాడని చెప్పుకుంటాం మనం. అంటే చెప్పడానికి ఎన్నయినా చెబుతాం. అవన్నీ మన కోసం కాదని అర్థం. ఇప్పుడు నాయకుల మాటలు, బాబాలు, ప్రవచనకారులు మాట్లాడుతున్న మాటలు, బోధనలు విన్నపుడు హరిదాసుగారు గుర్తుకు రాక మానడు. మాటలకు చేతలకు ఎక్కడా పొంతన లేక పోవడం అనేది మనల్ని పట్టి పీడిస్తున్న పెద్ద జాడ్యం. విన్న వన్నీ చాలా బాగా అనిపిస్తాయి. చెబుతున్న వాళ్లు గొప్పవాళ్లుగా కీర్తించబడతారు. కానీ అసలు ఆచరణకు వచ్చే సరికి చేతులెత్తేస్తారు. ఇదీ మన బోధకుల వరుస. ఒకసారి మహాత్మాగాంధీ గారిని వారి అనుచరులు ఇలా దీన్ని ఆచరించటం సాధ్యమవుతుందా? అని అడిగారట. అప్పుడు గాంధీ ఏమన్నాడంటే, నేను పది రోజుల తర్వాత చెబుతానని చెప్పి తాను ఆ పదిరోజులు ఆచరించి సాధ్యమేనని తెలుసుకుని అడిగిన వారికి చెప్పాడని ప్రతీతి. ఇప్పుడలా ఎవరున్నారు! మాటలు కోటలు దాటుతాయి. చేతలు గడపలు దాటవు అన్నట్లు గానే సాగుతున్నది. ఈ మధ్య మనం చాలా ఇష్టంగా సోషల్ మీడియాలో వింటున్న ప్రబోధాలు.. ముఖ్యంగా ఈష పౌండేషన్ అధినాయకుడు జగ్గీ వాసుదేవ్ ఆలోచనలూ, వివరణలు, బోధనలు చాలా మందిని ఆకట్టుకుంటున్నాయి. ఆయన తమిళనాడులో పెద్ద ఆశ్రమం, శిష్య బృందం, దాని నిర్వహణ చాలా పెద్ద వ్యవస్థనే ఉంటుంది. డ్యాన్సులు, పాటలు, మాటలు, క్షేత్ర పర్యటనలూ, ప్రకృతి ఆస్వాదనలు, ఇన్నీ అన్నీ కావు, పెద్ద ఫాలోయింగ్ ఉన్న గురువర్యులు ఆయన. అయితే ఇటీవల ఒక రిటైర్డ్ ప్రొఫెసర్ కామరాజు మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ను వేసారు. అదేమంటే తన ఇద్దరు కుమార్తెలను ఈష పౌండేషన్ నుండి విడిపించాలని హైకోర్టును కోరారు. ఈ కేసు విచారణను చేపట్టిన హైకోర్టు, సద్గురు జగ్గీ వాసుదేవ్ ఒక ప్రక్క తన కుమార్తెకు చక్కగా పెళ్లి చేసి, జీవితంలో స్థిరపడేట్లు చేసి, మరో ప్రక్క ఇతర యువతులను ఐహిక జీవితాన్ని వొదిలి యోగా కేంద్రాల్లో సన్యాసినులుగా బతికే విధంగా ఎందుకు ప్రోత్సహిస్తున్నారని కోర్టు ప్రశ్నించింది. తన కూతుళ్ళను పౌండేషన్ మాయలో పడేసి ఆశ్రమానికి బంధీలుగా చేశారని తండ్రి ఆవేదనకు కోర్టు జగ్గీని అలా ప్రశ్నించింది. 'ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నామని భావిస్తున్న మీకు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం పాపంగా కనపడటంలేదా?' అని ధర్మాసనం ఆ ఇద్దరు కుమార్తెలనూ ప్రశ్నించింది. ఇదీ మన 'సద్గురు' ఆచరణ! విచారణ చేస్తున్నా చివరికి కోర్టు ఏం చేస్తుంది అనేది. ఆయన ప్రభావ పలుకుబడిల మీద ఎలా పరిణమిస్తుందనేది వేరే విషయం. ఇక్కడే ఇంకో ప్రస్థావన చూడవచ్చు. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్లో సనాతన ధర్మాచరణ కోసం బయలు దేరిన పవన్ కళ్యాణ్ మాటలే ఎలా మారాయో గమనించవచ్చు. 'నేను బలమైన సనాతన ధర్మాన్ని ఆచరించే వాడిని, దాన్ని కాపాడటానికి కృషి చేస్తాను' అని ప్రకటించాడు. అంతకు ముందు ఓ ఇంటర్వ్యూలో ఇదే పవన్ 'గోమాంసం గురించి ఇపుడు ఇంత గొడవ జరుగుతోంది. నాకు ఆకలివేసి, వేరే దారిలేక పోతే, బీఫ్ తినాల్సి వస్తే తిని ముందుకు పోతాను' అని కుండబద్దలు కొట్టారు. మన చాగంటివారు చేసిన ఒక బోధనలో ఏమన్నారంటే, 'భార్యకు విడాకులు ఇవ్వటం, దంపతులు విడిపోవటం అనే మాట సనాతన ధర్మంలో లేనే లేదని చెప్పారు. ఒకవేళ పొరపాట్లు ఏమైనా చేసినా ఉద్దరించి మళ్లీ తన ప్రక్కకు తెచ్చుకోవడమే చేయాలి గౌతమునిలా' అని ప్రవచించారు. ఇది ఆయనకు వర్తిస్తుందా? అని మాత్రం ప్రశ్నించకండి. నిజంగా ధర్మాన్ని ఆచరించాలని వీరికి ఉందా? సనాతనధర్మం అనే ఒక భావాన్ని పట్టుకుని రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవటం తప్ప. సమధర్మ పాటింపే నేటి కాల ధర్మము. అందరినీ సమంగా చూడాలనేదే అందరూ పాటించాల్సిన ధర్మం. శాశ్వతమైన నీతులు, ధర్మాలు, ఆచరణలు ఉండవు. కాలాన్ని బట్టి ఆచారాలు, నీతులు మారతాయి. అట్లాంటిది, తిరిగి వెనక్కి వెళతామని ఎవరు చెప్పినా అది వాస్తవం కాదని అర్థం చేసుకావాలి. ఎదుటి వాళ్లకు చెప్పటానికే అన్ని విషయాలూ ఉన్నాయని సద్గురులు నిరూపించారు. ఆ అపర సనాతన ధర్మాలూ నిరూపిస్తున్నాయి. వినేవాళ్లంగా మనమంతా అప్రమత్తంగా ఉండాలి మరి!

# ఓటుకే భద్రత లేదు!

### ఎన్నికొచ్చిన ప్రతిసారీ తప్పని నమోదు పట్టభద్రుల ఎమెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ సెప్టెంబర్ 30 నుంచి కొత్త ఓటర్ల నమోదు శాశ్వత జాబితా రూపకల్పనకు డిమాండ్



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల తంతు ప్రహసనంలా మారింది. ఈ జాబితాలో పేరు ఉండాలంటే ప్రతిసారి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని చెబుతుండడం అందరికీ ఇబ్బంది అవుతోంది. వచ్చే ఏడాది మార్చి నెలలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తాజాగా షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నా, గతంలో ఓటుహక్కు వినియోగించుకున్న పట్టభద్రుల జాబితా లేదని, మళ్లీ కొత్తగా నమోదుకు చర్యలు చేపట్టింది.

కొరిటెపాడు(గుంటూరు): ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని అర్హులైన పట్టభద్రులంతా సెప్టెంబర్ 30వ తేదీ నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో తమ ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ ఎన్నికలు జరిగే ప్రతిసారీ ఇలా ఓటు హక్కు నమోదు చేసుకోవాలంటే ఎలా అంటూ ఓటర్లు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోయినా.. పట్టభద్రులైతే చాలు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఎమ్మెల్సీకి పోటీ చేసే అభ్యర్థికి తొలి, ద్వితీయ, తృతీయ ప్రాధాన్య ఓట్ల ద్వారా కనీసం 50 శాతంపై అనుకూలంగా పడితేనే విజయం వరిస్తుంది.

### 3 లక్షలు దాటే అవకాశం

ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 2019 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2,48,799 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో కేవలం 1,14,325 (45.79 శాతం) మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. మార్చి 2025లో జరిగే పట్టభద్రుల ఎన్నికలకు సుమారు 3 లక్షల మందికిపైగా నమోదు చేసుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

### నమోదు నిబంధనలు ఇవీ..

' ఈ ఎన్నికలు జరిగే నియోజకవర్గాల పరిధిలో ఏదైనా డిగ్రీ పూర్తి చేసినవారు మళ్లీ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి.' ఫాం 18 వినియోగించుకుని దరఖాస్తు అందించాలి. ' సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో నమోదుకు అవకాశం ఉంది. ' ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే.. అధికారులు నేరుగా ఇంటి చిరునామాకు వచ్చి ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. ' ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి పరిశీలనా ఉండదు. ' ఫాం 18లో వివరాలను తొలుత పూరించాలి. ఆధార్ కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ నకలు, నివాస ధ్రువపత్రం సెట్‌గా చేసి మండల తహసీల్దార్, గ్రామ సచివాలయం, మీ సేవా కేంద్రాల్లో అందించవచ్చు.

### హక్కులను హరించినట్టే..

పట్టభద్రుల ఎన్నికలు జరుగుతున్న ప్రతిసారీ ఓటు నమోదు చేయించుకోమనడం సరికాదు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు ఇవ్వడమంటే ప్రజల హక్కులను హరించినట్లే. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు వేసిన వారిని కొత్తగా నమోదు నుంచి మినహాయించాలి. – తూము వెంకటేశ్వరరెడ్డి, బీకాం, గుంటూరు

### పునరాలోచన అవసరం

పట్టభద్రుల ఓటు నమోదును గ్రామ సచివాలయాల్లో చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలి. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ఓటు నమోదు పట్టభద్రులను అనుమానించడమేనని భావిస్తున్నాం. దీనిపై ఎన్నికల కమిషన్ పునరాలోచన చేయాలి.

## మీరందరూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించండి



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర యువతను మోసం చేసిందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సిద్దిపేట ఎమ్మెల్యే టీ హరీశ్ రావు అక్టోబర్ 6 ఆదివారం ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు హామీలను నమ్మి జిల్లాల్లో ప్రచారం చేసిన యువత ఇప్పుడు నిరుద్యోగంతో అల్లాడుతున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు హామీలను అమలు చేయకపోవడంతో వృద్ధులకు పింఛన్లు అందడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణాలను అమలు చేయకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ మాజీ ఆర్థిక మంత్రి విమర్శించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని నిరుద్యోగంపై హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచినా ఎలాంటి పురోగతి లేదని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ విస్మరించిందని ఆరోపించారు. "గత ఏడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలి. గ్యారెంటీలు అమలు చేయలేకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదు, రుణమాఫీ పూర్తి చేయలేదు, రైతు బంధును నిలిపివేశారు, రైతు భరోసా దిక్కులేకుండా పోయింది, బోనస్‌ను బోగస్ చేశారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అన్నరు, పది నెలలు గడిచాయి అతీ గతి లేదు. నాలుగు వేల నిరుద్యోగ భృతికి నీళ్లు వదిలారు. ఈ దసరాకు మీ ఊళ్లకు వస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులతో అలాయ్ - బలాయ్ తీసుకుంటూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించండి. మీ ప్రాంతాల్లోని కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్‌లపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిస్తున్నాను" అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలి: రాహుల్



కొల్హాపూర్: రాజ్యాంగ పరిరక్షణకు రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇందు కోసం పార్లమెంటులో చట్టాల ఆమోదానికి కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కొల్హాపూర్‌లో జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ, దేశంలో కులగణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందువల్ల ప్రతి కులంలో ఎంతమంది జనాభా ఉన్నారనేది తెలియడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థపై వారికి ఏమేరకు నియంత్రణ ఉందనేది తెలుస్తుందని అన్నారు.

జమ్మూకశ్మీర్‌లో 'నామినేటెడ్' మంటలు!

"దేశ జనాభాలో 90 శాతం మందికి అవకాశాల తలుపులు మూసేశారు. జనాభాలోని ఒక చిన్నపాటి వర్గమే కీలకమైన విధాన నిర్ణయాలపై ఆధిపత్యం చెలాయిస్తోంది. దేశ జనాభాలో కనీసం 50 శాతం మంది ఓబీసీలు ఉన్నారు. 90 మంది టాప్ ఐఏఎస్ అధికారుల్లో ఈ వర్గం నుంచి కేవలం ముగ్గురే ఉన్నారు. అదేవిధంగా దళితులు, ఆదివాసీలు కలిసి జనాభాలో 23 శాతం ఉన్నారు. కీలక పదవుల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. దళితులు ముగ్గురు, ఆదివాసీలు ఒకరు ఉన్నారు. ఈ వాస్తవాన్ని మరుగుపరచేందుకే జనగణనను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు. ఈ వర్గాలను అణగదొక్కేందుకే దళితులు, వెనుకబడిన తరగతులకు చెందిన చరిత్రను పాఠ్యాంశాలలోంచి కనుమరుగు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడాన్ని 'డి రిజర్వేషన్'తో రాహుల్ పోల్చారు. ఏళ్ల తరబడి రిజర్వేషన్లను బీజేపీ, ఆర్ఎస్ఎస్ అణగదొక్కుతున్నాయని విమర్శలు గుప్పించారు.

## ఈ రూట్‌లో నమో భారత్ ట్రయల్ రన్





**న్యూఢిల్లీ,:** దేశీయ రైల్వే నెట్‌వర్క్‌లో కీలక మార్పులు చోటు చేసుకుంటోన్నాయి. వందే భారత్‌తో దీనికి తెర తీసింది కేంద్ర ప్రభుత్వం. ఈ సెమీ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్‌కు అనూహ్య స్పందన లభిస్తోన్న నేపథ్యంలో- రైల్వేల్లో మరిన్ని ప్రయోగాలకు శ్రీకారం చుట్టింది. తాజాగా మరిన్ని సెమీ హైస్పీడ్ రైళ్లు పట్టాలెక్కనున్నాయి. రీజినల్ రైళ్లు ఇవి. దూర ప్రాంతాల మధ్య ఇవి రాకపోకలు సాగించవు. మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ (ఎంఎంటీఎస్) తరహాలో రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టీఎస్) కారిడార్‌లలో మాత్రమే ఈ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. ఇవి రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలో ఉండవు. వీటిని పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా నేషనల్ క్యాపిటల్ రీజియన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తొలి సెమీ హైస్పీడ్ ఆర్ఆర్‌టీఎస్ రైలు ఇదివరకే ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ రీజియన్ పరిధిలో అందుబాటులోకి వచ్చింది. 82 కిలోమీటర్ల కారిడార్ ఇది. మొదట్లో ఈ రైలుకు ర్యాపిడ్ ఎక్స్ అని పేరు పెట్టారు. ఎన్సీఆర్‌టీసీ ఈ రైలు సర్వీసులను పర్యవేక్షిస్తుంది. దేశంలో ఆర్ఆర్‌టీఎస్ వ్యవస్థ కింద ప్రవేశపెట్టబోయే మొట్టమొదటి సెమీ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ ఇదే. ర్యాపిడ్ ఎక్స్ అనే బ్రాండ్ నేమ్ మీదే వివిధ రీజియన్ల మధ్య దశలవారీగా ఈ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. ర్యాపిడ్ ఎక్స్ లోగోగా గ్రీన్ లీఫ్‌ను ఎంపిక చేశారు. వాహన కాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణకు గుర్తుగా గ్రీన్ లీఫ్‌ను లోగోగా ఎంచుకున్నారు అధికారులు. డీకార్బనైజేషన్, గ్రీన్ ఎనర్జీకి ఇది రెప్రజెంట్ చేస్తుంది. ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధిలో వాహన కాలుష్యం ఏ స్థాయిలో ఉంటోందో తెలిసిన విషయమే. ఆ తరువాత దీని పేరును కేంద్రం నమో భారత్‌గా మార్చింది. రెండో విడతలో ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధిలోని సాహిబాబాద్- న్యూ అశోక్ నగర్ ఆర్ఆర్‌టీఎస్ స్టేషన్ల ప్రవేశపెట్టబోతోంది. దీనికోసం శనివారం నాడే ట్రయల్ రన్ సైతం ఆరంభం అయ్యాయి. ఈ రెండు స్టేషన్ల మధ్య దూరం 12 కిలోమీటర్లు. ఈ లైన్‌లో నమో భారత్ రైలును అందుబాటులోకి తీసుకుని రావడం వల్ల న్యూ అశోక్ నగర్ నుంచి మీరట్ సౌత్ ఆర్ఆర్‌టీఎస్ స్టేషన్ మధ్య 40 నిమిషాల ప్రయాణ సమయం తగ్గుతుంది. అవుటర్ ఢిల్లీ, గ్రేటర్ నొయిడా, మీరట్ వంటి ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే వారికి ఈ రైలు అనువుగా ఉంటుందని ఎన్సీఆర్‌టీసీ పేర్కొంది.

## మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో అమిత్ షా సమీక్ష..!



**న్యూఢిల్లీ,:** నేడు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమీక్ష నిర్వహించనున్నారు. అమిత్ షా అధ్యక్షతన జరిగే సమావేశానికి హాజరుకానున్నారు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, హోంమంత్రులు, సీఎస్‌లు, డీజీపీలు. 2026 నాటికి మావోయిస్టుల సమస్య రూపుమాపడమే లక్ష్యంగా సమీక్ష జరగనుంది. ఈ హోంశాఖ సమీక్షకు తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్ హాజరుకానున్నారు. త్వరలో మావోయిస్టు సమస్య నుంచి విముక్తి అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం చత్తీస్‌గఢ్ అభయారణ్యంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తదుపరి కార్యాచరణ, రాష్ట్రాల భాగస్వామ్యంపై చర్చించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమీక్ష సమావేశంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఝార?ండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్,కేరళ, చత్తీస్‌గఢ్ మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.

# ఎవరికోసం ఈ అవతారం?



సొంతంగా ఇంకొంత బలం పుంజుకుంటేనే చంద్రబాబు దగ్గర కూడా గౌరవం లభిస్తుందనీ, లేకుంటే ఉపగ్రహం మాదిరిగానే మిగిలిపోతామనీ హైకమాండ్ దగ్గర వాదిస్తున్నది. తెలుగుదేశం పార్టీతో పొత్తును కొనసాగించినా సొంత బలం పెంచుకొని ఎక్కువ స్థానాలను దక్కించుకోవలసిన అవసరం జాతీయ నాయకత్వానికి కూడా ఉన్నది. సొంత బలం పెంచుకోవడానికి వారి దగ్గరున్న ప్రణాళిక పాత మంత్రమే! మత విశ్వాసాలను ఆలంబన చేసుకోవాలి. వైపీ బ్యాచ్ నాయకత్వం కింద ఉన్న రాష్ట్ర బీజేపీతో ఈ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని హైకమాండ్

భారతీయ జనతా పార్టీ వారు ఉత్తర భారతదేశాన్ని తమ కంచుకోటగా భావించుకుంటారు. ఆ కోట బీటలు వారుతున్న ఆనవాళ్లు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ ప్రాంతంలో రాజకీయంగా నష్టం జరిగితే దానిని పూడ్చుకోవడానికి కొత్త ప్రాంతాలకు విస్తరించాలి. ఇది కాషాయ దళానికి తక్షణ కర్తవ్యం. ఉత్తరాదిన బలపడటం కోసం మూడు దశాబ్దాల కిందనే మతాన్ని రాజకీయాల్లోకి లాగిన ఘనత ఆ పార్టీదే! అదే వ్యూహంతో దక్షిణాది విస్తరణకు కమల దళం అడుగులు వేస్తున్నది. కర్ణాటక, తెలంగాణాల్లో దాని ఎత్తుగడలు ఒకమేరకు ఫలించాయి. సుదీర్ఘ పోరాటం తర్వాత కేరళలో ఆ పార్టీ వోటు బ్యాంకు చెప్పుకోదగినంత పెరిగింది. ఆంధ్ర, తమిళనాడు మాత్రమే ఇంకా కొరకరాని కొయ్యలుగా మిగిలాయి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు కమల దళాలను కూరలో కరివేపాకులా చంద్రబాబు వాడేసుకుంటున్నారని బీజేపీలో చాలామంది బాధపడుతుంటారు. చంద్రబాబుకు ఆయన మామగారైన ఎన్టీరామారావు 'జామాతా దశమగ్రహం' అనే పేరును ఖాయం చేశారు. ఈ దశమ గ్రహానికి ఉపగ్రహం మాదిరిగా పరిభ్రమిస్తున్న కారణంగా స్వయం ప్రకాశితం కాలేక పోతున్నామని 'ఒరిజినల్ పరివార్' (ఓపీ బ్యాచ్) చింతాక్రాంత మవుతున్నది. వ్యక్తిగత పొరపొచ్చాల వల్ల మధ్యలో రెండు పార్టీలు దూరమైన ఓ రెండేళ్లు తప్పితే రాష్ట్ర బీజేపీలో ఎప్పుడూ 'యెల్లో పరివార్' (వైపీ బ్యాచ్)దే పైచేయి. ఇటీవల చంద్రబాబు సాక్షాత్తూ శ్రీ వేంకటేశ్వరుని ప్రసా దాన్నే రాజకీయాల్లోకి లాగడం, ఫలితంగా ఆయనపై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేయడం తెలిసిన సంగతులే. తెలుగు దేశం పార్టీ నాయకులెవరూ సుప్రీం వ్యాఖ్యలపై స్పందించలేదుకానీ బీజేపీ అధ్యక్షురాలి హోదాలో ఉన్న వైపీ బ్యాచ్ నాయకురాలు మాత్రం తీవ్ర ఆవేదనకు గురయ్యారు. న్యాయ మూర్తుల కామెంట్లనే ఆమె తప్పుపట్టారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు అవాంఛనీయ వ్యాఖ్యలు చేసిన సంద ర్భాన్నీ, సన్నివేశాన్నీ కూడా గమనించాలి. కూటమి అధికారంలోకి వచ్చి వంద రోజులు గడిచినా ఒక్క హామీని పట్టాలెక్కించకపోవడం... వరద నివారణ చర్యల్లో వైఫల్యం... వరద బాధితుల సహాయ చర్యల్లో చేతులెత్తేసిన సందర్భం. మూడు కూటమి పార్టీలు ముచ్చటగా జరుపుకున్న శతదినోత్సవ వేడుక ఆ సన్నివేశం. కనుక తిరుమలేశుడి లడ్డూ ప్రసాదాన్ని రాజకీయాల్లోకి లాగాలనుకోవడం కూటమి ఉమ్మడి వ్యూహంగానే భావించవలసి ఉంటుంది. ఆ వ్యూహం గొంతు కలో పచ్చి వెలక్కాయ పడ్డట్టుగా న్యాయమూర్తుల వ్యాఖ్యలు ఉండటంతో వైపీ బ్యాచ్ బీజేపీకి బీపీ పెరిగిపోయింది. చంద్రబాబుపైనే పూర్తిగా ఆధారపడటం, ఆయన పల్లకీని నిరంతరం మోయడం పట్ల బీజేపీలో భిన్నాభిప్రాయాలు న్నాయి. రాష్ట్ర బీజేపీలో చంద్రబాబు స్వయంగా ప్రవేశపెట్టిన వైపీ బ్యాచ్ (యెల్లో పరివార్)కు యథాతథ స్థితి పట్ల అభ్యంత రాలేమీ లేవు. ఒరిజినల్ పరివార్ (ఓపీ బ్యాచ్) మాత్రం పార్టీ

అభిప్రాయపడి ఉండవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు కలిగిన వాడు, దాదాపు 13 శాతం జనాభా ఉన్న సామాజికవర్గానికి చెందిన వ్యక్తి, సినిమాల్లో మాదిరిగా వేషాల్నీ, సంభాషణల్నీ అవలీలగా మార్చగలిగినవాడు వారి దృష్టిలో పడ్డారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ చాలాకాలంగా బీజేపీ అధిష్ఠానానికి విధేయుడిగా ఉంటున్నారు. ఇంక కావలసిందేముంది? వీరవైష్ణవావతారం సిద్ధమైంది. శ్రీమహావిష్ణువు అవతారాలన్నీ ధర్మ సంస్థాపనార్థం సంభవించి కర్తవ్యం పూర్తికాగానే ఆయనలోనే ఐక్యమైపోయాయని చదువుకున్నాము. కానీ కమలం పార్టీ సృజించిన ఈ కొత్త వీరవైష్ణవమూర్తి వచ్చే ఎన్నికల కర్తవ్యానికి ముందుగానే అదే పార్టీలో విలీనమయ్యే అవకాశాలున్నాయని విశ్వసనీయ సమాచారం. సినీనటుడు కావడం వల్ల పొరుగు రాష్ట్రమైన తమిళనాడులోనూ ఆయన సేవలు వాడుకోవాలని బీజేపీ పెద్దల ఆలో చన. తమిళనాడులో అన్నామలై పాదయాత్ర చేసి పార్టీకి కొంత ఊపు తెచ్చినా ఆశించిన స్థాయిలో ఫలితం కలుగలేదు. బీజేపీ సొంతంగా ఏపీలో బలపడటం సహజంగానే చంద్రబాబుకు ఇష్టం ఉండకపోవచ్చు. కానీ ఆయనక్కూడా మరో దారి లేదు. వంద రోజుల్లోనే ప్రభుత్వ ప్రతిష్ఠ కనీవినీ ఎరుగని రీతిలో దిగ జారింది. ఈ మాట ప్రతిపక్షం వాళ్లు చెప్పడం కాదు. తెలుగు దేశం పార్టీకి వీరవిధేయులుగా ఉన్నవారు, సోషల్ మీడియా వేదికగా ఆ పార్టీ కోసం ఎన్నికల యుద్ధం చేసినవారు కూడా తీవ్రంగా విమర్శిస్తున్నారు. వారు చేస్తున్న ట్వీట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారుతున్నాయి. ఇకముందు తెలుగుదేశం పార్టీ పరిస్థితి నానాటికీ దిగ జారుడే తప్ప మెరుగయ్యే అవకాశం లేదు. ఉద్యోగుల బదిలీల్లో, ఇసుక దోపిడీలో, లిక్కర్ దుకాణాల పేరుతో పిండుకుంటున్న లంచాల ఫలితంగా ఇప్పటికే పార్టీ జెండా అవినీతి కంపు కొడు తున్నది. ఒక్క వాగ్దానం అమలు కాలేదు. ఈ రకమైన ట్రాక్ రికార్డుతో వారు జనం ముందుకు వెళ్లగలిగే పరిస్థితి రానున్న రోజుల్లో సాధ్యం కాకపోవచ్చు. అటువంటప్పుడు మత విశ్వా సాలు రెచ్చగొట్టే పార్టీ వెంట నడవడం గుడ్డిలో మెల్ల కదా! పవన్ కల్యాణ్ ధరించిన కొత్త అవతారాన్ని చంద్రబాబే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించాడనుకోవాలి. కాకపోతే తిరుమల లడ్డూ ప్రసాదం ప్రతిష్ఠను పణంగా పెట్టి ఆయన ఆ టెంకా యను కొట్టారు. కూటమి సమావేశంలో చంద్రబాబు కల్తీ వ్యాఖ్యలు చేసిన మూడోరోజే పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష - కాషాయ వస్త్రధారణ ప్రారంభమైంది. స్క్రిప్టు చేతిలో సిద్ధంగా ఉంటే సినిమా చకచకా తీసేయవచ్చని ప్రసిద్ధ దర్శకులు చెప్పే మాట ఇక్కడ కూడా రుజువైంది. ప్రాయశ్చిత్త దీక్షను తిరుమలలో శ్రీవారి దర్శనం చేసుకుని ఆయన విరమించారు. ఈ సందర్భంగా తిరుపతిలో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ 'సనాతన ధర్మం' అనే మాటను హిందూ మతానికి పర్యాయపదంగానే ఆయన వాడారు. 'నేను ముమ్మాటికీ సనాతన హిందువునే. నా ప్రాణాన్ని అడ్డుపెట్టయినా సనాతన ధర్మాన్ని కాపాడుకుంటాను. దానికోసం నా రాజకీయ హోదాను, పదవిని, అధికారాన్నే కాదు... నా ప్రాణాల్ని కోల్పోవడానికి సిద్ధమ'ని గంభీరంగా ప్రకటించారు. గతంలో సనాతన ధర్మాన్ని విమర్శించిన ఉదయనిధి స్టాలిన్‌పై పేరు చెప్పకుండా నిప్పులు చెరిగారు. పవన్ కల్యాణ్ తన ప్రాణాలు బలిపెట్టడానికి కూడా సిద్ధపడిన 'సనాతన ధర్మం' అంటే ఏమిటన్న ప్రశ్న సాధారణ ప్రజల మెదళ్లను ఇప్పుడు తొలుస్తున్నది. ఆయన ఉపన్యాసమంతా గమనిస్తే హిందూ మతావలంబనే సనాతన ధర్మాన్ని పాటించడం అని భావిస్తున్నట్టుగా ఉన్నది. భారతీయ తాత్విక ధారలో ఎక్కడ కూడా ఇటువంటి ప్రస్తావన లేదని పలువురు పండితుల అభిప్రాయం. అపౌరుషేయాలుగా, సకల శాస్త్రాలకు మాతృశాస్త్రంగా భారతీయులు పరిగణించే వేదాల్లో సనాతన ధర్మం అనే మాటను ఎక్కడా వాడలేదని చెబుతారు. బౌద్ధ సాహిత్యంలో ఏది సత్యమో అది సనాతనం... అంటే శాశ్వతమైనదనే ప్రస్తావన ఉన్నదట! అంటే ఉషస్సు సత్యం. సూర్యుడు సత్యం. చంద్రుడు సత్యం, గ్రహగతులు సత్యం కనుక అవి సనాతనం, అంటే శాశ్వతమని అర్థం. అట్లాగే సత్య వాక్కు కూడా! వర్ణాశ్రమ ధర్మం పేరుతో మానవ అసమానతలకు పెద్దపీట వేసి, స్త్రీ స్వాతంత్ర్యాన్ని నిరాకరించిన మనుస్మృతిలో కూడా సత్యవాక్పాలనే సనాతన ధర్మమనే ప్రస్తావన ఉన్నది. మహాభారత యుద్ధానంతరం అంపశయ్య మీదున్న భీష్మాచార్యుని దగ్గర రాజధర్మాన్ని తెలుసు కోగోరిన పాండవులు ఆయన చెంతకు వచ్చారట! పరిపాలకులు ప్రజా సంక్షేమాన్ని కనిపెట్టి ఉండటం సనాతనమని భీష్ముడు వారికి ఉపదేశించాడట! వ్యాస భారతంలో ఈ ప్రస్తావన ఉన్న దని ఇటీవల 'ఫ్రంట్‌లైన్' ప్రచురించిన ఓ వ్యాసంలో రచయిత ఉటంకించారు. సత్యం సనాతనం, అంటే శాశ్వతం. ధర్మం యుగాన్ని బట్టి, కాలాన్ని బట్టి సామాజిక కట్టుబాటు కోసం ఏర్పడిన నియమావళి. ఈ ప్రజాస్వామిక యుగంలో ధర్మం అనేది రాజ్యాంగబద్ధమైంది. మన రాజ్యాంగం మత ప్రసక్తి లేని లౌకికత్వానికి కట్టుబడింది. అట్లాగే ప్రజా సంక్షేమాన్ని ధ్యేయంగా ప్రకటించింది. పౌరుల హక్కులకు పట్టం కట్టింది. ఇప్పుడు ఈ సనాతన ధర్మం రాజ్యాంగ ధర్మానికి భిన్నమైనదా? ఎందు కంటే, సనాతన ధర్మంపై న్యాయస్థానాలు చిన్నచూపు చూస్తున్నాయని కూడా తిరుపతి సభలో పవన్ కల్యాణ్ అభియోగాన్ని మోపారు. పైగా అన్యమతాలకు కొమ్ము కాస్తున్నాయని కూడా న్యాయస్థానాలపై ఆయన విమర్శలు చేశారు. భారత రాజ్యాంగాన్ని నిర్వచించడం, దాని ఆదర్శాలను నిలబెట్టడం రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన న్యాయస్థానాల విధి. అటువంటి న్యాయస్థానాలకు స్వమతం ఏమిటి? అన్యమతం ఏమిటి? ఇదేమి అభియోగం? రాజ్యాంగాన్ని పక్కనపెట్టి సనా తన ధర్మాన్ని క్రోడీకరిద్దామా! ఇప్పుడు బీఫ్ తిన్నారనే అభియోగాలతో వీరహిందువులంతా కొందరిని వెంటాడి వేటాడి వధిస్తున్నారు. ఇది సనాతనమా? వేదకాలంలోని ముని వాటికల్లో పశుమాంస భక్షణ ఆమోదయోగ్యమే కదా! రుగ్వేద కాలంలో వసుక్ర రుషి దేవేంద్రుడిని ఇలా ప్రార్థించాడట! "ఓ ఇంద్రుడా! నీ కొరకు రుత్విక్కులు వేగంగా మత్తెక్కించే సోమాన్ని సిద్ధం చేస్తున్నారు. నీవు సోమాన్ని తాగు తున్నావు. వారు నీ కొరకు వృషభాన్ని వండుతున్నారు. నీవు ఆహారాన్ని తింటున్నావు" - ఈ రుగ్వేద శ్లోకాన్ని మహాపండిత రాహుల్ సాంకృత్యాయన్ తన 'రుగ్వేద ఆర్యులు' పుస్తకంలో ఉటంకించారు. కనుక ఆచార వ్యవహారాలు, ఆహారపు అల వాట్లు వగైరా ధర్మాధర్మ విచికిత్సలన్నీ కాలానుగుణంగా మారుతూ వస్తున్నాయి. ఈ కాలానికి రాజ్యాంగమే భారతీయ ధర్మశాస్త్రం. సత్యం ఒక్కటే శాశ్వతం. ప్రజా సంక్షేమం కూడా సనాతనమని మహాభారతం చెబుతున్నది. మన రాజ్యాంగం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది. హిందూ ధర్మ రక్షణే సనా తన ధర్మ రక్షణగా భావిస్తే అందుకోసం చాలామంది స్వాము లున్నారు. శంకర పీఠాలతో సహా బోలెడన్ని పీఠాలున్నాయి. అదనంగా రాజకీయ పీఠాధిపతులెందుకు? ప్రజల్లో తమ హక్కుల పట్ల చైతన్యం పెరిగిన ప్రతిసారీ, సమాన అవకాశాల కోసం ముందుకొస్తున్న ప్రతి సందర్భంలో పెత్తందారీ ప్రవక్తలు వారి స్వార్థచింతనకు మత విశ్వాసాల ముసుగు తొడిగి ముందుకు తోస్తున్నారు. ప్రజా చైతన్యాన్ని పక్కదారి పట్టిస్తు న్నారు. ప్రజలారా... తస్మాత్ జాగ్రత్త!!

# దుర్గమాసుర సంహారం



దుర్గముడికి బ్రహ్మదేవుడు ఈ వరమిచ్చిన తక్షణమే వేదమంత్రాలు విప్రులకు దూరమయ్యాయి. ఎవరికీ ఏ మంత్రమూ స్ఫురించని పరిస్థితి వాటిల్లింది. సంధ్యావందనాదుల వంటి నిత్య నైమిత్తిక కర్మానుష్ఠానాలు, యజ్ఞ యాగాదులు నిలిచిపోయాయి. ఇలా ఎందుకు జరిగిందో అర్థంకాక వేదపండితులు పరస్పరం ప్రశ్నించుకోసాగారు. ఎవరికీ సమాధానం దొరకదాయె! ముల్లోకాల్లోనూ హాహాకారాలే తప్ప ఎక్కడా స్వాహాకారాలు వినిపించని పరిస్థితి దాపురించింది. హవిర్భాగాలు అందక దేవతలందరూ శక్తిహీనులుగా మారారు. దుర్గముడు ఇదే అదనుగా తలచి స్వర్గాన్ని

పూర్వం దుర్గమాసురుడు అనే రాక్షసుడు ఉండేవాడు. హిరణ్యాక్షుడి వంశానికి చెందిన రురుడి కొడుకు అతడు. దుర్గముడు పరమనీచుడు, దుర్మార్గుడు, అతిక్రూరుడు, పరపీడనా పరాయణుడు. దేవతల బలమంతా వేదాలలోనే ఉన్నందున వేదాలను నాశనం చేస్తే చాలు, దేవతలందరినీ ఇట్టే నాశనం చేయవచ్చని తలచాడు. అదంత తేలికగా అయ్యే పనికాదు. అందువల్ల ముందుగా బ్రహ్మను ప్రసన్నుడిని చేసుకుని, అనుకున్న పని సాధించాలనుకున్నాడు. అనుకున్నదే తడవుగా హిమాలయాలకు వెళ్లి, అక్కడ బ్రహ్మదేవుడి గురించి ఘోరమైన తపస్సు చేశాడు. దుర్గముడి తపస్సు తీవ్రతకు ముల్లోకాలు గడగడలాడాయి. నక్షత్రాలు గతులు తప్పాయి. సూర్యచంద్రులు తేజోవిహీనులయ్యారు. దేవతలంతా హాహాకారాలు చేయడంతో బ్రహ్మదేవుడు హంసవాహనంపై బయలుదేరి, దుర్గముడి ఎదుట ప్రత్యక్షమయ్యాడు. దుర్గమా! నీ తపస్సుకు ప్రసన్నుడనయ్యాను. వరం కోరుకో' అన్నాడు బ్రహ్మదేవుడు. 'బ్రహ్మదేవా! వేదాలలోను, ఈ ముల్లోకాలలోను బ్రాహ్మణులకు తెలిసిన మంత్రాలన్నింటినీ నాకు స్వాధీనం చేయి. దేవతలను జయించే బలం ఇవ్వు' అని కోరాడు దుర్గముడు. 'తథాస్తు' అని పలికి బ్రహ్మదేవుడు అంతర్ధానమయ్యాడు.

ముట్టడించాడు. వజ్రదేహుడైన దుర్గముడిని ఎదిరించడం దేవతలకు శక్తికి మించిన పని అయింది. అతడి చేతిలో చావు దెబ్బలు తిని తలో దిక్కూ పారిపోయారు. దుర్గముడు అమరావతిలోని దేవేంద్ర భవనానికి చేరుకున్నాడు. అతడు అక్కడకు రాకముందే, సమాచారం తెలుసుకున్న దేవేంద్రుడు పలాయనం చిత్తగించాడు. స్వర్గాన్ని విడిచి పారిపోయిన దేవతలందరూ దేవేంద్రుడితో పాటు కొండల్లోను, కోనల్లోను ఎవరికీ కనిపించకుండా తలదాచుకోసాగారు. దిక్కుతోచక అడవులు పట్టిన దేవతలంతా ఆపద నుంచి బయటపడటానికి ఆదిపరాశక్తిని పూజించడం ప్రారంభించారు. మరోవైపు, హోమాలు లేక వర్షాలు కురవడం మానేశాయి. నేలంతా ఎండి బీటలు పడింది. చెరువులు, నూతులు ఎండిపోయాయి. నదీ నదాలలో కూడా నీటిజాడ కనుమరుగైంది. ఈ అనావృష్టి వందేళ్లు కొనసాగింది. కరవు కరాళ నృత్యానికి పశుపక్ష్యాదులు చాలా వరకు అంతరించాయి. మనుషులు అసంఖ్యాకంగా ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఇంటింటా శవాలు, ఏ ఊళ్లో చూసినా కళేబరాల గుట్టలు పడి ఉన్న దృశ్యాలే కనిపించసాగాయి. ఈ దారుణ పరిస్థితికి విప్రులందరూ కలత చెందారు. ఏం చేయాలో దిక్కుతోచక వారందరూ హిమాలయాలకు చేరి, నిరాహారులై ఆదిపరాశక్తిని స్తుతించసాగారు. విప్రుల ప్రార్థనలకు ప్రసన్నురాలైన ఆదిపరాశక్తి వారి ఎదుట ప్రత్యక్షమైంది. మెడలో ఫలపుష్ప వనమూలికాదుల మాలలను, అనంత హస్తాలలో అశేష ఆయుధాలను ధరించి కరుణారస సాగరంలా వారి ముందు నిలిచింది. దుఃఖిస్తున్న ప్రజలను చూసి, జగజ్జనని అనంత నయనాలు ఏకధారగా వర్షించాయి. ఆ వర్షధారలకు భూమిపైనున్న వాపీ కూప తటాకాదులు నీటితో నిండాయి. ఓషధులు పులకించాయి. ఫలపుష్పాది వృక్షాలు పచ్చదనాన్ని సంతరించుకున్నాయి. అప్పటి వరకు కొండ కోనల్లో దాక్కున్న దేవతలందరూ బయటకు తరలి వచ్చి, విప్రులతో కలసి గొంతు కలిపి దేవిని స్తుతించడం ప్రారంభించారు. జగన్మాత పరవశు రాలైంది. తన చేతుల్లోని పండ్లు, కాయలు అందరికీ అందించింది. పశుపక్ష్యాదులకు కావలసిన ఆహారాన్ని వాటికి అందించింది. ఫల శాకాదులు అందించడంతో విప్రులు, దేవతలు జగజ్జననిని 'శాకంబరి' అంటూ శ్లాఘించారు. సురనరాది ప్రాణికోటి ఆహారాన్ని అందుకుంటున్న కోలాహలం దుర్గముడికి వినిపించింది. ఏం జరుగుతోందో తెలుసుకుని రమ్మని దూతలను పంపించాడు. వారు తిరిగి వచ్చి, తాము చూసినదంతా చెప్పారు. దుర్గముడు ఆగ్రహోదగ్రుడయ్యాడు. ఆయుధాలు ధరించి, రథారూఢుడై సైన్య సమేతంగా హుటాహుటిన జగజ్జనని చుట్టూ ఉన్న దేవతల వద్దకు చేరుకున్నాడు. వస్తూనే శరపరంపర కురిపించాడు. దేవతలందరూ ఎదిరించి పోరాడు. విప్రులు కూడా శక్తి మేరకు యుద్ధం చేశారు. రాక్షస సేనల ధాటికి దేవ సేనలు, విప్రసమూహం తట్టుకోలేకపోవడంతో హాహాకారాలు మిన్నుముట్టాయి. 'త్రాహి! త్రాహి!' అంటూ వారంతా జగజ్జననిని శరణు కోరారు. జగజ్జనని దేవ మానవుల చుట్టూ తేజోమయ రక్షణవలయాన్ని ఏర్పరచింది. రాక్షసుల ఆయుధాలు ఆ వలయం అంచులను తాకి, గోడను తాకిన గులకరాళ్లలా రాలిపోతున్నాయి. జగన్మాత స్వయంగా యుద్ధరంగానికి వచ్చింది. దేవి శరీరం నుంచి అనంతంగా శక్తి స్వరూపిణులు ఆవిర్భవించారు. వారంతా చిత్ర విచిత్రమైన ఆయుధాలతో రాక్షస సేనలను ముట్టడించి, క్షణాల్లోనే తుదముట్టించారు.

దుర్గముడు విచిత్రరథంపై రణరంగానికి వచ్చాడు.

చండప్రచండంగా యుద్ధం చేశాడు. భూమ్యాకాశాలను కమ్మేసినట్లుగా శరపరంపరను కురిపించి, అనంతశక్తులను జయించాడు. జగన్మాత ఎదుట తన రథాన్ని నిలిపాడు. ఇద్దరికీ ఘోర యుద్ధం జరిగింది. చివరకు జగజ్జనని ప్రయోగించిన బాణాలకు దుర్గముడు నెత్తురు కక్కుకుంటూ రథం మీద నుంచి నేలమీద దొర్లిపడి మరణించాడు. దుర్గముడి చావుతో దేవతలు ఆనంద తాండవం చేశారు. ముల్లోకాలూ తిరిగి శాంతిని పొందాయి.

## కాశ్మీర్‌లో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదు..? అసలు తప్పు ఎక్కడ జరిగింది..?

కాశ్మీర్ లోయలో ఉగ్రవాదాన్ని అంతం చేసి, ఆ ప్రాంతంలో అభివృద్ధి చేపట్టాలని బీజేపీ ఎన్నో ప్రయత్నాలు చేసింది. గతంలో ప్రతీ శుక్రవారం రాళ్లు రువ్వే సంస్కృతికి చరమగీతం పలికింది. అయినా కూడా తాజాగా జరిగిన ఎన్నికల్లో కాశ్మీర్ లోయ ప్రాంతంలోని ఓటర్లు బీజేపీకి వేటేసేందుకు పెద్దగా ఇష్టం చూపలేదు. ఈ విషయం ఎగ్జిట్ పోల్స్ ఫలితాలనుబట్టి చూస్తే తెలుస్తోంది. బీజేపీ ఇచ్చిన 'నయా కాశ్మీర్' నినాదం పెద్దగా పనిచేయలేదని తెలుస్తోంది. సీఓటర్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. చూస్తే జమ్మూ కాశ్మీర్‌లో హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందని అంచనా. నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ)-కాంగ్రెస్ కూటమి 95 స్థానాలు ఉన్న అసెంబ్లీలో 40-48 స్థానాలు గెలుచుకుంటుందని అంచనా వేసింది. ఇక్కడ జమ్మూ ప్రాంతంలో మాత్రం బీజేపీ ఘనంగా బలపడుతుందని సర్వేలు అంచనా వేస్తున్నాయి. జమ్మూలో ఉన్న 43 సీట్లలో బీజేపీ 27-31 స్థానాలు గెలుచుకుంటుందని చెబుతున్నాయి. ఇక కాశ్మీర్ లోయలోని 47 స్థానాల్లో మాత్రం బీజేపీ ఖతా తెరిచే పరిస్థితి కనిపించడం లేదు. మొత్తంగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఫరూఖ్ అబ్దుల్లా నేతృత్వంలోని ఎన్సీ-కాంగ్రెస్ కూటమికి మాత్రం గుడ్ న్యూస్‌గా చెప్పొచ్చు. ఇక్కడ కాంగ్రెస్ పెద్దగా బలపడకపోయినప్పటికీ, ఎన్సీ సొంత బలంపైనే ఆధారపడింది.


### అసలు ఎక్కడ తప్పు జరిగింది..?


లోక్‌సభ ఎన్నికల్లో లోయలోని మూడు పార్లమెంట్ సెగ్మెంట్లకు బీజేపీ పోటీ కూడా చేయలేదు. ఇక్కడే బీజేపీకి సీన్ అర్థమైంది. నిజానికి ఆర్టికల్ 370 రద్దు కాశ్మీర్ ప్రజల అభివృద్ధికి ఆటంకం అని ఒప్పించడంలో బీజేపీ విఫలమైంది. తమకు ఉన్న హక్కును బీజేపీ తీసేసిందనే భావన లోయలోని ముస్లింలలో పేరుకుపోయింది. దీనికి తోడు ఆర్టికల్ 370 రద్దు సమయంలో చాలా రోజుల పాటు ఈ




ప్రాంతంలో ఆంక్షలు విధించడం కూడా ప్రజల్లో కోపాన్ని నింపింది. దీనికి తోడు ఫరూఖ్ అబ్దుల్లా ఎన్సీ, మెహబూబా ముఫ్తీ పీడీపీ పార్టీలు ఆర్టికల్ 370 రద్దుని తమకు జరిగిన అన్యాయంగా చిత్రీకరించాయి. దీనిని బీజేపీ బలంగా కౌంటర్ చేయలేకపోయింది. తీవ్రవాదం, వేర్పాటువాదం, రాళ్లదాడులు తగ్గినప్పటికీ, ఇక్కడ ప్రజలు తమ మాట్లాడే హక్కును కోల్పోయామనే భావనని కలిగి ఉన్నారు. దీంతోనే లోయపై బీజేపీ పట్టు కోల్పోయింది. కాశ్మీర్ లోయలో పెద్ద ఎత్తున పెట్టుబడులు అక్కడి స్థానిక విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని బీజేపీ హామీ ఇచ్చింది. దీంట్లో పెద్దగా పురోగతి లేకుండా పోయింది. ఏదైమైనా జమ్మూ కాశ్మీర్‌లో బీజేపీ బలమైన శక్తిగా ఎదిగినప్పటికీ, లోయలోని ఓటర్లను మాత్రం ఆకట్టుకోలేకపోయిందనే భావన ఎగ్జిట్ పోల్స్‌లో వ్యక్తమైంది.

# సనాతన ధర్మమే ఊతం.. దక్షిణాదిన కమలం వ్యూహం!





తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్‌ను మాటుమాయం చేసే ఆత్రుతలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు బిజెపి బలోపేతం కావడానికి దోహదపడి ఫలితంగా తన పార్టీని బలహీనపరుచుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు సహకరించారు. ఇప్పుడిక బిజెపి తన బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడింది తెలంగాణలో. పొరుగునే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మిత్రపక్షాలతో కలిసి అధికారంలోకి కూడా వచ్చింది. చంద్రబాబు నాయుడుకు భారతీయ జనతా పార్టీతో శాశ్వత మిత్రత్వం ఎప్పుడూ లేదు. అవసరాన్ని బట్టి ఆయన బిజెపితో కలుస్తుంటారు, విడిపోతుంటారు. ప్రస్తుతం ఆయన ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉండడం కూడా అంతవరకే. పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టిన నాడు చేగువేరా భక్తుడు, తనది కమ్యూనిస్టు భావజాలం అని చెప్పుకున్నవాడు. ఒక దశలో బిజెపిని, ఆ పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించినవాడు. తర్వాత కాలంలో భారతీయ జనతా పార్టీకి ఆయన అత్యంత సన్నిహితుడై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రియ శిష్యుడు అయిన విషయం తెలిసిందే. లడ్డూ వివాదం చంద్రబాబు నాయుడు లేవనెత్తగానే ప్రాయశ్చిత్త దీక్ష పేరుతో పవన్ కళ్యాణ్ కాషాయాలు ధరించి సనాతన ధర్మ రక్షకుడిగా మారిపోయాడు. పవన్ కళ్యాణ్ ఇప్పుడు ప్రతిపాదిస్తున్న వారాహి డిక్లరేషన్ ప్రకారం అది అమలు జరిగినట్టయితే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పవన్ కళ్యాణ్ ప్రతిపాదనలను అంగీకరించి అట్లాంటి బోర్డుని ఏర్పాటు చేస్తే తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతుల్లోంచి వెళ్లిపోతుంది. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్ర ప్రాంతం విడిపోయిన నాడే తమిళనాడు టిటిడి తమకు కావాలని డిమాండ్ చేసింది. అప్పటికి ఆ ముప్పు తప్పినా ఇప్పుడు పవన్ కళ్యాణ్ ప్రతిపాదనల రూపంలో మరో ముప్పు ఆంధ్రప్రదేశ్‌కు రానున్నట్టు కనిపిస్తున్నది. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ బీహార్‌లో తన నూతన పార్టీ జన్‌సురాజ్ ప్రారంభించిన సందర్భంగా ఒక వార పత్రికకు ఇచ్చిన

ఇంటర్వ్యూలో జాతీ య రాజకీయాల మీద అత్యంత ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. సరే తన రా ష్ట్రానికి సంబంధించిన నాయకులు లాలూ ప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్‌ల పని అయిపోతుందని చెప్తూనే ఈ ఆసక్తికరమైన వ్యాఖ్యలు ప్రశాంత్ కిషోర్ చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం స్థిరంగా ఉంటుందా లేదా అనే విషయం రానున్న కొద్దిరోజుల్లో జరగనున్న ఎనిమిది తొమ్మిది రాష్ట్రాల ఎన్నికల ఫలితా ల మీద ఆధారపడి ఉంటుందని చెప్పారు. హర్యానా, మహారాష్ట్ర, జార?ండ్ ఢి ల్లీ, బీహార్, బెంగాల్, తమిళనాడు, అసోం రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో భార తీయ జనతా పార్టీ కనుక మంచి ఫలితాలు సాధిస్తే కేంద్ర ప్రభుత్వానికి ఢోకా ఉండదని చెప్పారు ఆయన. అయితే ఈ రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి మంచి ఫలి తాలు సాధించగలదా అనేది కొంచెం అనుమానమే. ప్రస్తుతం ముగిసిన జ మ్మూకశ్మీర్, హర్యానా ఎన్నికల్లో బిజెపికి తీవ్రమైన ఎదురు దెబ్బలు తగలను న్నట్టు సర్వేలు చెప్తున్నాయి. జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఫలితాలు బిజెపికి అంత ఆశాజనకంగా లేవన్నది అందరికీ తెలిసిన విషయం. ఎన్‌డిఎ కూటమికి నాలుగు వందల సీట్లు, బిజెపి సొంతంగా 300 సీట్లు లభిస్తాయని చెప్పుకున్న కమలనాథలకు 2024లో నిరాశే ఎదురైంది. దేశ ప్రజలు బిజెపిని 240 సీట్లకు పరిమితం చేశారు. వరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారం లోకి వచ్చి అందులో 2019లో అత్యద్భుతమైన ఫలితాలు సాధించిన భారతీ య జనతా పార్టీ రానున్న రాష్ట్రాల ఎన్నికల్లో తమ పరిస్థితి ఏమిటో అర్థం చేసు కోకుండా పరిస్థితిని గురించి ఆలోచించకుండా ఉంటుందా. ఒకవేళ ప్రశాంత్ కిషోర్ చెప్పినట్టుగా రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపికి ఎదురు దెబ్బ తగిలినట్టయితే కేంద్ర ప్రభుత్వాన్ని సుస్థిరపరచుకోవడం కోసం వ్యూహాలు తప్పకుండా పన్నుతుంది. నిజానికి ఈ 2024 ఎన్నికల్లోనే అట్లాంటి ఒక వ్యూ హాన్ని బిజెపి రచించింది. ఆ వ్యూహంలో భాగమే దక్షిణాది మీద తీవ్రమైన దృ ష్టి పెట్టడం. ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో దక్షిణాదిలో భారతీయ జ నతా పార్టీ నాయకులు మెరుగైన ఫలితాల కోసం ఎటువంటి ప్రయత్నం చేసా రో అందరూ చూశారు. ఫలితాలు కూడా కొద్దిగా మెరుగ్గానే కనిపించాయి. తెలంగాణ వంటి రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిది లోక్‌సభ స్థానా లను బిజెపి ఒంటరి పోటీలో దక్కించుకున్నది. 2014లో తెలంగాణ రాష్ట్రం సాధించి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ స్వయంకృతాపరాధం కారణంగా బిజెపి ఈ స్థాయికి ఎదిగింది అనడంలో సందేహం లేదు. తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్‌ను

మాటుమాయం చేసే ఆత్రుతలో మా జీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు బిజెపి బలోపేతం కావడానికి దోహదపడి ఫలితంగా తన పార్టీని బలహీనపరుచుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందు కు సహకరించారు. ఇప్పుడిక బిజెపి తన బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడింది తెలంగాణలో. పొరుగునే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మిత్రపక్షాలతో కలిసి అధికారంలోకి కూడా వచ్చింది. మరో దక్షిణాది రాష్ట్రం కర్ణాటక మిశ్రమ ఫలి తాలను ఇస్తున్నా సుదీర్ఘ కాలంగా వామపక్ష, ప్రజాస్వామ్య ఫ్రంట్ దిగ్విజ యంగా కొనసాగుతున్న కేరళ, ద్రవిడ రాజకీయాలకు పెట్టని కోట అయిన తమిళనాడు ఈ రెండు రాష్ట్రాలూ బిజెపికి కొరకరాని కొయ్యలుగా ఉన్నాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో అక్కడి సుస్థిర ప్రభు త్వాలను గురించిన ఆలోచనలో బిజెపి నాయకత్వం పడినట్టుగా ఇటీవలి పరిణామాల వల్ల అర్థం అవుతున్నది. కేరళలో మార్క్సిస్ట్ పార్టీలో అక్కడి ము ఖ్యమంత్రి సీనియర్ వామపక్ష నాయకుడు పినరయి విజయన్‌కి నిన్నమొన్నటి దాకా అత్యంత సన్నిహితుడు అయిన పార్టీ శాసన సభ్యుడు పివి అన్వర్ ఆయన మీద చేసిన తిరుగుబాటు వెనక ఎవరున్నా బిజెపి ఈ పరిణామాలను ఆసక్తిగా గమనిస్తున్నది. తమ ముఖ్యమంత్రి విజయన్ ఆర్ఎస్ఎస్‌తో చేతులు కలిపారని అన్వర్ విమర్శిస్తున్నారు. ముస్లింలను అతిగా దగ్గరికి తీసినందుకే మొన్నటి లోక్‌సభ ఎన్నికలలో వామపక్ష ప్రజాస్వామ్య ఫ్రంట్ పరాజయం పాలైందని అంటూ బిజెపి, ఆర్ఎస్ఎస్ లైన్‌ను మార్క్సిస్ట్ పార్టీ అంగీకరించింద ని అన్వర్ ఆరోపణ. దీనితో పాటు కేరళలో సిపిఎం అంతర్గత రాజకీయాలు కూడా అక్కడి అధికార పక్షంలో ముసలం పుట్టిందా అనే అభిప్రాయం కలిగి స్తున్నట్టు తెలుస్తున్నది. అయితే దక్షిణాదిలో బలం పెంచుకోవాలని అనుకుం టున్న బిజెపి ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోదన్నది తెలియనిది కాదు. తమిళనాడులో అధికారంలో ఉన్న ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) ముఖ్యమంత్రి స్టాలిన్ తన కుమారుడు, ప్రముఖ సినీ నటు డు ఉదయనిధి స్టాలిన్‌ను ఇటీవలే ఉపముఖ్యమంత్రిగా నియమించడంతో ఆస క్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉదయనిధి యువ రాజకీయ వేత్త మాత్రమే కాకుండా ప్రముఖ తమిళ నటుడు. హిందుత్వ రాజకీయాలకు వ్యతి రేకమైన డిఎంకె లైన్‌ను బలంగా ముందుకు తీసుకుపోయే క్రమంలో సనాతన ధర్మం మీద ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్రమైన వివాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. దక్షిణాది ముఖచిత్రం ఇట్లా ఉన్న సమయంలో బిజెపి తన రాజకీయాలను ముందుకు తీసుకుపోవడానికి ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితి బాగా కలిసి వచ్చినట్టుంది. తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ ప్రసాదానికి సంబంధించిన వివాదం అందరికీ తెలిసిందే. శ్రీవారి ప్రసాదం లడ్డూలో కల్తీ జరిగిందని, లడ్డూ కోసం వాడే నెయ్యిలో జంతువు కొవ్వు ఉందని సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ఒక పసలేని ప్రకటన అత్యంత వివాదాస్పదమై చివరికి సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ను కాదని మరింత ఉన్నత స్థాయి దర్యాప్తు కోసం సిబిఐ నేతృత్వంలో ఒక కమిటీని వేయడం గమనార్హం. చంద్రబాబు నాయుడు కేవలం గత ప్రభుత్వా న్ని, అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని అప్రతిష్ఠ పాలు చేసే ఆలోచన తో ఆధారం లేని లడ్డూ కల్తీ వివాదాన్ని ముందుకు తెచ్చి కొరివితో తల గోక్కు న్నట్టున్నారు. ఇక్కడ వెనకటికి అత్యంత రాజభక్తి కలిగిన ఒక కోతి కథ గుర్తొస్తు న్నది. ఆ కోతి రాజభక్తిని మెచ్చిన రాజు దానికో మంచి కత్తి ఇచ్చి తన వ్యక్తిగత అంగరక్షకుడిగా నియమించుకున్నాడట. ఒకరోజు రాజు గాఢ నిద్రలో ఉన్నా డు. కాపలాగా ఉన్న కోతికి రాజు ముక్కు మీద ఒక ఈగ వాలడం కనిపించిం ది. నా రాజుకు నిద్రా భంగం చేస్తావా అని కోతి ఆగ్రహించి ఆ ఈగను చంప డానికి కత్తితో రాజు ముక్కు మీద కొట్టిందట. తర్వాత ఏమైందో చెప్పాల్సిన అ వసరం లేదు కదా. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లడ్డూ వివాదం లేపగానే ఆయన ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష పేరుతో చేసిన పనులు రాజు కోతి కథను గుర్తుచేస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేయాలనే దుగ్ధతో చంద్రబాబు నాయుడు మొదలుపెట్టిన పని ఇప్పుడు టిటిడి ఆంధ్రప్రదేశ్ ప్ర భుత్వం చేతుల్లోంచి పోయే పరిస్థితి ఏర్పడింది. ఆయన డిప్యూటీ పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ బోర్డు ఏర్పాటు ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చారు. ఇతర మతాల వలెనే హిందూ ధార్మిక సంస్థలన్నీటిని ప్రభుత్వ ఆధీనంలో కాకుండా ఈ సనాతన బోర్డుకు అప్పగించాలని కూడా ఒక వాదన

మొదలైంది. చంద్రబాబు నాయుడుకు భారతీయ జనతా పార్టీతో శాశ్వత మిత్రత్వం ఎప్పుడూ లేదు. అవసరాన్ని బట్టి ఆయన బిజెపితో కలు స్తుంటారు, విడిపోతుంటారు. ప్రస్తుతం ఆయన ఎన్‌డిఎ కూటమిలో భాగస్వా మిగా ఉండడం కూడా అంతవరకే. పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టిన నాడు చేగువేరా భక్తుడు, తనది కమ్యూనిస్టు భావజాలం అని చెప్పుకున్నవాడు. ఒక దశలో బిజెపిని, ఆ పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమ ర్శించినవాడు. తర్వాత కాలంలో భారతీయ జనతా పార్టీకి ఆయన అత్యంత సన్నిహితుడై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రియ శిష్యుడు అయిన విషయం తెలిసిందే. లడ్డూ వివాదం చంద్రబాబు నాయుడు లేవనెత్తగానే ప్రాయశ్చిత్త దీ క్ష పేరుతో పవన్ కళ్యాణ్ కాషాయాలు ధరించి సనాతన ధర్మ రక్షకుడిగా మా రిపోయాడు. 11 రోజులు దీక్ష చేసి ఆపసోపాలు పడుతూ మెట్ల మార్గంలో తి రుమల చేరుకుని దేవుని దర్శించుకున్న తర్వాత తిరుపతి లో ఆయన వారాహి డిక్లరేషన్ పేరిట చేసిన ప్రకటన సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడి న మాటలు చర్చనీయాంశంగా మారినాయి. కొండ నాలికకు మందే స్తే ఉన్న నాలుక ఊడింది అన్నట్టు తిరుమల లడ్డూ ప్రసా దంలో కల్తీ జరిగిందని మాట్లాడబోయి చివరికి టిటిడిని పోగొట్టుకునే పరిస్థితి వచ్చిందా అని చంద్రబాబు నాయు డు ఇప్పుడు బేంబేలు పడిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఎందుకంటే పవన్ కళ్యాణ్ ఇప్పుడు ప్రతిపాదిస్తున్న వారా హి డిక్లరేషన్ ప్రకారం అది అమలు జరిగినట్టయితే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పవన్ కళ్యాణ్ ప్రతిపాదనలను అంగీక రించి అట్లాంటి బోర్డుని ఏర్పాటు చేస్తే టిటిడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతుల్లోంచి వెళ్లిపోతుంది. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్ర ప్రాంతం విడి పోయిన నాడే తమిళనాడు టిటిడి తమకు కావాలని చేసింది. అప్పటి కి ఆ ముప్పు తప్పినా ఇప్పుడు పవన్ కళ్యాణ్ ప్రతిపాదనల రూపంలో మరో ముప్పు ఆంధ్రప్రదేశ్‌కు రానున్నట్టు కనిపిస్తున్నది. చంద్రబాబునాయుడు ఎట్లా భారతీయ జనతా పార్టీని పూర్తిగా నమ్మడో భారతీయ జనతా పార్టీ కూడా ఆ యన్ని ఏనాడూ నమ్మదు. తమ పార్టీని స్వతంత్రంగా బలోపేతం చేసుకోవడా నికి బిజెపి పెద్దలు చేసిన ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదు ఇప్పటి వరకు. ఒక దశలో తాను క్రిస్టియన్ అని, ముస్లింనని, కమ్యూనిస్టునని బహిరంగంగా ప్రక టించుకున్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఆంగ్లంలో 'అన్ అపాలజిటి కల్లీ ఐయామ్ ఏ సనాతని హిందూ' అని సిగాలు ఊగిపోవడం వెనక దక్షిణాదిలో తమకు ఒ క నాయకుడిని తయారు చేసుకోవాలన్న బిజెపి వ్యూహం ఉన్నదా అని పరిశీల కులు చర్చించుకుంటున్నారు. పవన్ వారాహి డిక్లరేషన్ పేరిట తిరుపతిలో జరిపిన సభలో మాట్లాడిన మాటలు అటువంటి అభిప్రాయం కలి గించక మానవు. పేరు చెప్పి రాహుల్ గాంధీని, పేరు చెప్పకుండా ఉదయనిధి స్టాలిన్‌ని ఆయన దుయ్యబ ట్టారు. రాహుల్ గాంధీ అయోధ్యలో రామాలయ ఆవిష్కరణ సభను నాచ్‌గా నాతో పోల్చాడని, ఉదయనిధి స్టాలిన్ సనాతన ధ ర్మాన్ని వైరస్ తో పోల్చాడని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మాన్ని గురించి పవన్ కళ్యాణ్ చేసిన ప్రకటనల మీద తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయ నిధి స్టాలిన్‌ను వ్యాఖ్యానించమని జర్నలిస్టులు కోరగా 'వెయిట్ అండ్ సీ' అని వదిలేసారాయన. పవన్ కళ్యాణ్ తిరుపతి సభలో కాసేపు తమిళంలో కూడా మాట్లాడిన వి షయం గమనించాలి. ఇంగ్లీష్‌లో మాట్లాడి రాహుల్ గాంధీకి, త మిళంలో మాట్లాడి ఉదయనిధి స్టాలిన్‌కి తన ఛాలెంజ్ తెలియ జేయాలనుకు న్నారేమో పవన్ కళ్యాణ్. అట్లా పవన్ తిరుపతిలో త్రిభాషా ప్రసంగం చేశారు. పవన్ కళ్యాణ్ మంచి నటుడు, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్ప టివరకు అధికారం చవిచూడని ఒక సామాజిక వర్గానికి ప్రతినిధి. ఆయన మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ లేదా మరో రచయిత రాసి ఇస్తే డైలాగులు అద్భుతంగా చె ప్పగలడు. అట్లా రాసిచ్చింది చదవడం అనేది సినిమాల్లో పని కొస్తుంది గానీ ప్రజలను ఉ ద్దేశించి మాట్లాడేటప్పుడు కుదరదు. తిరుప తి సభలో పవన్ కళ్యాణ్ ఒక యోగి విష సర్పం కథ చెప్పుకొచ్చారు. పరమత సహ నం సరేగాని సనాతన ధర్మాన్ని దూషి స్తుంటే, వ్యతిరేకిస్తూ ఉంటే చూస్తూ ఊ రుకోం అని చెప్పడానికి ఉదాహరణగా ఆయన ఈ కథ చెప్పినట్టున్నారు. కథ ఏమిటంటే యోగి ఒక మఠానికి వెళ్లినప్పుడు అక్కడివాళ్లు ఒక విష సర్పం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని చెప్తారు. యోగి ఆ విష సర్పంతో మాట్లాడి అక్కడి వారిని కాటేయ వద్దని, ఇబ్బంది పెట్టవద్దని చెప్పి వెళ్ళిపోతా డు. కొంత కాలానికి మళ్లీ యోగి అక్కడికి వెళ్లేసరికి సర్పం గాయాలతో పడి ఉంటుంది. నీ మాటలు విని ఎవరినీ గాయపరచనందుకు, కాటువేయనందు కు చిన్నపిల్లల దగ్గర నుంచి ప్రతి వాళ్లు నా మీద రాళ్ళేసి కొడుతున్నారు, కర్రల తో కొడుతున్నారు అని బాధపడుతూ చెప్పింది పాము. అప్పుడు యోగి నిన్ను కాటేయ వద్దన్నాను, కానీ బుసకొట్టి భయపెట్ట వద్దన్నానా అని చెప్పాడట. పవ న్ కళ్యాణ్ ఇక్కడ ఏం చెప్పదలుచుకున్నారు విష సర్పాన్ని సనాతన ధర్మంతో పోల్చుతున్నారా? సమూహాలను ఉద్దేశించి మాట్లాడేటప్పుడు మనం మాట్లాడే విషయాలపట్ల ప్రజలు ప్రభావితం కావాలని అనుకున్నప్పుడు రాజకీయాల్లో ఉన్న వాళ్ళు కొంచెం ఆలోచిస్తే బాగుంటుంది. ఇక పవన్ కళ్యాణ్ చేసిన వ్యా ఖ్యలు వాటికి ఉదయనిధి స్టాలిన్ స్పందన మీద మరో బిజెపి వీరాభిమాని సనాతన ధర్మ ప్రచారకర్త రిపబ్లిక్ టివి జర్నలిస్టు అర్నాబ్ గోస్వామి ఉదయని ధి స్టాలిన్ స్పందన సనాతన ధర్మాన్ని బెదిరించేదిగా ఉందని విపరీతార్థాలు తీశారు. 'వెయిట్ అండ్ సి' అంటే 'ఆగే ఆగే క్యా హోతా హై దేఖో ' (ముందు ముందు ఏం జరుగుతుందో చూస్తుండండి) అని అర్థం. అది సనాతన ధర్మాన్ని బెదిరించడమే అని అర్నాబ్ వ్యాఖ్యానం. ప్రజలు ఎన్నుకున్న వాళ్ళు అధికా రం చేపట్టేది ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన పనులు చేయడా నికి అని మరిచిపోయి సనాతన ధర్మం ఉద్ధరణకు బయలుదేరడం విడ్డూరం. ఏదిఏమైనా తిరుమల లడ్డూ వివాదం బిజెపికి లడ్డూలా దొరికినట్టుంది. దక్షి ణాదిన బలపడటం కోసం బిజెపి వ్యూహంలో భాగంగా పవన్ కళ్యాణ్ ఇవన్నీ చేస్తున్నట్టయితే సనాతన ధర్మ పరిరక్షణ సంగతి ఏమో కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాగ్రత్త పడాల్సిందే.

# పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చిన ఇజ్రాయిల్

గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి అక్టోబరు 7వ తేదీతో ఏడాది పూర్తవుతుంది. హమాస్ దాడిని ఒక సాకుగా చూపించి ఇజ్రాయిల్ గాజాపై మానవ మారణహోమం ప్రారంభించింది. హమాస్‌ను నిర్మూలించేందుకే తాను గాజాపై దాడి చేస్తున్నానని చెప్పింది. ఆ లక్ష్యం సాధించడం అటుంచి ఇజ్రాయిల్ ఈ రోజుకు వచ్చేసరికి మొత్తం పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చింది. లెబనాన్, ఇరాన్, సిరియా, ఎమెన్, ఇరాక్‌లపై దాడికి ఒడిగడుతున్నది. ఇజ్రాయిల్ దురాక్రమణలో భాగంగా వేసే ప్రతి అడుగునూ బలపరుస్తూ అమెరికా గట్టిగా వత్తాసుదారుగా నిలిచింది. గత పక్షం రోజులలో లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న సైనిక దాడులు యుద్ధం స్వభావాన్నే మార్చేశాయి. ఒక పథకం ప్రకారం మొదలుపెట్టిన దాడిలో అది దక్షిణ లెబనాన్‌పై ముమ్మర వైమానిక దాడులకు దిగింది. పేజర్లు ఇతర సమాచార సాధనాలను ఉపయోగించి హిజ్బుల్లా నాయకుల హత్యలకు పాల్పడింది. సంస్థ కేంద్రంలో వున్న హిజ్బుల్లా ప్రధాన కార్యదర్శి హసన్ నస్రుల్లాను ఒక బంకర్ విధ్వంసక బాంబర్‌తో హత్య చేయడంతో యుద్ధం మరింత తీవ్రమైంది. దక్షిణ లెబనాన్‌పై ఒక పరిమిత స్థానిక లక్ష్య నిర్దేశిత భూతల యుద్ధం ప్రారంభిస్తున్నట్టు ఇజ్రాయిల్ అక్టోబర్ ఒకటిన ప్రకటించింది. అయితే వాస్తవంలో అది పూర్తి స్థాయి భూతల యుద్ధం కోసం లెబనాన్ సరిహద్దులలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో ఒక దుష్ట రాజ్యం. అన్ని అంతర్జాతీయ చట్టాలనూ, ఒప్పందాలనూ ఉల్లంఘించి అది దేశ దేశాలలో పథకం ప్రకారం హత్యలు, దాడులు సాగిస్తున్నది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఇరానియన్ భూభాగంపై వైమానిక దాడులకు పాల్పడ్డం ద్వారా హమాస్ ప్రధాన ప్రతినిధి ఇస్మాయిల్ హనియే ప్రాణాలు తీసింది. నూతనంగా ఎన్నికైన ఇరాన్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు వెళ్లిన హనియేను బలిగొన్న తర్వాత అది బీరుట్‌ను లక్ష్యంగా చేసుకుని నస్రుల్లాను హతమార్చింది. నస్రుల్లా హత్య తర్వాత హిజ్బుల్లా దాదాపు తుడిచి పెట్టుకు పోయినట్టేనని ఇజ్రాయిల్ ప్రకటించింది. అలాంటి దారుణమైన హూంకరింపులు వాస్తవానికి చాలా దూరంగా వుంటాయి. 1992లో ఇజ్రాయిల్ హిజ్బుల్లా సహ వ్యవస్థాపకుడు, రెండవ కార్యదర్శి అబ్బాస్ అల్ ముసావీని హత్య చేసినట్టు ప్రకటించింది. ఆ స్థానంలో నస్రుల్లా వచ్చాడు. తను రెండు సార్లు ఇజ్రాయిల్ సైన్యం దురాక్రమణను ప్రతిఘటించాడు. హిజ్బుల్లా చేతుల్లో రెండుసార్లు పరాజయం పాలైన తర్వాత 2006లో ఇజ్రాయిల్ తను అనుకున్న లక్ష్యం సాధించలేక పోయినట్టు అంగీకరించాల్సి వచ్చింది. ఇదివరకటి తన దుస్సాహసాలకు ఏ గతి పట్టిందో ఇజ్రాయిల్ మరచి పోయినట్టు కనిపిస్తుంది.

గత చరిత్ర చెబుతున్నదేమిటి?

పశ్చిమాసియాలో అమెరికాకు బలమైన స్థావరంగా వున్న ఇజ్రాయిల్ అమెరికా భాషనే మాట్లాడుతున్నది. 'ఉధృతం నుంచి ఉపశమనం' అంటూ అది తన సైనిక వ్యూహాన్ని ప్రకటించింది. ఇదో లోపభూయిష్టమైన అవగాహన, విఫల వ్యూహం. ఉధృత సైనిక దాడితో శత్రువు లొంగిపోవలసి వస్తుందనేది ఈ వ్యూహంలో వుండే ఆలోచన. అయితే ఈ వ్యూహం ప్రకారమే విజయాలు దక్కుతాయనే గ్యారంటీ ఏమీ లేదని చెప్పడానికి చరిత్రలో అనేక ఉదాహరణలున్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా లిబియాలలో అమెరికా దారుణంగా ఓడిపోవడం చూశాం, ఇప్పుడూ ఇజ్రాయిల్‌కు అదే గతి పట్టబోతున్నది. హిజ్బుల్లా దళాలు తమ దాడులతో నిస్సహాయ స్థితిలో పడిపోయాయనీ, కనుక ఇరాన్ కూడా ఆ ప్రభావానికి గురై బలహీనంగా మారిందని యుద్ధోన్మాద ఇజ్రాయిల్ నాయకులు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌పై సైనిక దాడులు జరగాలని, ఆ దేశ అణు కేంద్రాలనూ లక్ష్యంగా చేసుకోవాలనీ చెబుతున్నారు. ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు తీసుకురావడం గురంచీ, పశ్చిమాసియా రాజకీయ ముఖచిత్రం మార్పు గురించీ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాట్లాడుతున్నారు. ఈ విశృంఖల భావాలతో రెచ్చిపోయిన ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో తన ఆధిపత్యం నెలకొల్పుకోవాలని నిర్లక్ష్యపూరితంగా ప్రయత్నిస్తోంది. అది అమెరికా ప్రయోజనాలకూ ఉపయోగకరమవుతుంది.

## అమెరికా వత్తాసు వల్లనే..

ఇజ్రాయిల్‌ను నిలవరించడానికి తన ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఇరాన్ ఇప్పుడు ఆ దేశంపై 180కి పైగా మిస్సైళ్లను ప్రయోగించింది. తమ గగనతలంపై ఇజ్రాయిల్ దాడి చేశాక ఇరాన్ ప్రతీకార దాడి చేయడం ఇది రెండోసారి. అమెరికా నుంచి, దాని మిత్ర దేశమైన బ్రిటన్ వంటి దేశాల నుంచి తిరుగులేని మద్దతు వల్లనే ఈ ప్రాంతంలో ఇజ్రాయిల్‌కు ధైర్యం వస్తున్నది. ఈ సంఘర్షణ ప్రతి దశలోనూ అమెరికా నుంచి ఇజ్రాయిల్‌కు మద్దతు లభిస్తూనే వుంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మరే దేశానికీ ఇవ్వనంతగా 12,400 కోట్ల డాలర్ల సహాయం అందించింది. 2016 నుంచి చూస్తే దశాబ్ది సహాయం పథకంలో భాగంగా ఇజ్రాయిల్ ఏటా మొత్తం 3800 కోట్ల డాలర్ల సహాయం అందుకున్నది. గాజాపై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించిన రోజున అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరింత సైనిక సహాయం అందిస్తామని వాగ్దానం చేశారు. పేలుడు పదార్థాలు, విధ్వంసక పరికరాలు అందించి ఇజ్రాయిల్ ఉక్కు చట్రాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇజ్రాయిల్ రక్షణ బలగాలు మానవ హక్కుల హననానికి పాల్పడుతున్నారని వస్తున్న నివేదికలను బొత్తిగా పెడచెవిన పెట్టి అమెరికా ఆగష్టులో ఇజ్రాయిల్‌కు తమ దేశ సైనిక పరికరాలను, ఆయుధాలను కొనుగోలు చేయడం కోసం 3500 కోట్ల డాలర్ల అదనపు సహాయం పంపించింది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఆయుధ పాటవం పెంపు కోసం 1400 కోట్ల డాలర్ల సాయం లభించింది. వీటన్నిటినీ మించి అమెరికా ఇజ్రాయిల్‌కు మద్దతుగా యుద్ధ విమానాలు, క్షిపణి విధ్వంసక ఆయుధాలు తరలించింది. ఇరాన్ మిస్సైళ్లను తిప్పికొట్టడంలో తమ సైన్యం కీలకమైన వ్యూహాత్మక పాత్ర పోషించిందని అమెరికా ప్రకటించింది. బ్రిటన్ కూడా అలాంటి ప్రకటనే చేసింది. ఇజ్రాయిల్‌కు అమెరికా ఇన్ని విధాల ఆర్థిక, ఆయుధ సహాయం అందిస్తుంటే కాల్పుల విరమణకూ యుద్ధ ప్రజ్వలన చల్లార్చడానికి ప్రయత్నిస్తున్నాని మాట్లాడటం కేవలం కంటి తుడుపు, పసలేని పల్లవి మాత్రమే.

## వంత పాడుతున్న మోడీ


పాలస్తీనాతో సంఘీభావం అనే విధానం నుంచి వైదొలగిన భారత ప్రభుత్వం అమెరికాకు, ఇజ్రాయిల్‌కు కూడా వ్యూహాత్మక భాగస్వామిగా వుంది. 12 నెలల్లోగా అన్ని ఆక్రమిత ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయిల్‌ను ఆదేశిస్తూ ఐక్యరాజ్యసమితి ముందుకొచ్చిన తీర్మానంపై ఓటింగులో పాల్గొనకుండా వుండిపోయింది. ఇజ్రాయిల్ పథకం ప్రకారం హత్యలు చేయించడాన్ని ఖండించే బదులు భారత ప్రభుత్వం మౌనంగా వుండిపోయింది. నెతన్యాహూతో జరిపిన ఫోన్ సంభాషణలో ప్రధానమంత్రికి టెర్రరిజాన్ని ఖండించేందుకు సమయం దొరికింది గానీ గాజా, లెబనాన్‌లపై ఇజ్రాయిల్ మారణ యుద్ధాన్ని ఖండించేందుకు ధైర్యం కూడగట్టుకోలేక పోయారు. భారత సైనిక దళాల ప్రధానాధికారి ఇజ్రాయిల్ పేజర్ బాంబులను గొప్ప దెబ్బగా ప్రశంసించారేగాని అలాంటి దాడులను ఖండించలేదు. అత్యంత లజ్జావిహీనమైన రీతిలో ప్రభుత్వం పేలుడు పదార్థాల, విడిభాగాల రవాణాను అనుమతిస్తున్నది. భారత్‌లో తయారైన డ్రోన్లను పాలస్తీని యన్లపై ప్రయోగించడానికి ఒప్పుకొంటున్నది. ఆక్రమిత ప్రాంతాల హక్కుల కోసం నిలబడే స్థితి నుంచి ఆక్రమణదార్ల వైపున నిలిచేవిధంగా మన విదేశాంగ విధానంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఎంతటి మార్పు తీసుకొచ్చిందో వీటన్నిటినీ బట్టి విదితమవుతుంది.

## పాలస్తీనియన్లకు సంఘీభావం

ఇజ్రాయిల్ దురాక్రమణ ప్రపంచ శాంతికి ముప్పుగా మారే ప్రమాదకర దశకు చేరుకున్నది. ఇది మరెంత మాత్రం తీవ్రతరమైనా సర్వ వినాశనకరమవుతుంది. వెంటనే కాల్పుల విరమణ చేయాలని కోరుతూ ప్రపంచ వ్యాపితంగా ప్రజలు ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా సమీకృతమవుతున్నారు. ఆయు ధాలను తరలించడానికి గానీ, వాటిని చేరవేసే పడవలు రేవులో దిగడానికి గానీ వారు అనుమతించడం లేదు. ఇజ్రాయిలీ యూనివర్సిటీలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవలసిందిగా తమ దేశంలో విద్యాలయాలపై విద్యార్థులు ఒత్తిడి తెస్తున్నారు. అలాంటి ప్రతిఘటన కార్యక్రమాలను మన దేశంలోనూ బలోపేతం చేయాలి. మన ప్రభుత్వంపై ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరా నిలిపివేసి పాలస్తీనియన్లకు సంఘీభావంగా నిలిచే పరిస్థితి తీసుకురావాలి.



## బీజేపీ తరపున ప్రచారం చేస్తా, కానీ..



న్యూఢిల్లీ: తాను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రచారం చేస్తానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్. అయితే, అందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ఓ సవాల్ విసిరారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు దేశంలోని 22 ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తే.. తాను బీజేపీ తరపున ప్రచారం చేస్తానని స్పష్టం చేశారు. తమ డిమాండ్‌ను నెరవేర్చేందుకు బీజేపీ సిద్ధమేనా? అని ప్రధాని నరేంద్ర మోడీకి అరవింద్ కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ఢిల్లీలో 'జనతా కీ అదాలత్' పేరిట నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు అంతటా విఫలమయ్యాయని ఆరోపించారు. అంతేగాక, హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో బీజేపీకి ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో బీజేపీ ప్రభుత్వాల పతనం ఖాయమన్నారు అరవింద్ కేజ్రీవాల్. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు అంటే.. ద్రవ్యోల్బణం, అవినీతి, నిరుద్యోగేనంటూ ఆరోపించారు. బీజేపీ ప్రజావ్యతిరేకమని మండిపడ్డారు. బస్ మార్షల్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లను తొలగించడంతోపాటు ఢిల్లీలో హోంగార్డుల వేతనాలను నిలిపివేసిందని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. దేశ రాజధానిలో ప్రజాస్వామ్యం లేదన్న కేజ్రీవాల్.. అక్కడ ఎల్జీ రాజ్యం నడుస్తోందని ఆరోపించారు. పదేళ్లలో బీజేపీ ఏమీ చేయలేదన్నారు అరవింద్ కేజ్రీవాల్. వచ్చే ఏడాదిలో ప్రధాని మోడీకి 75 ఏళ్లు నిండుతాయని.. ఇప్పటికైనా ప్రజలకు ఏమైనా చేయాలన్నారు ఢిల్లీ ఎన్నికలు రాబోతున్నాయని.. డిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటు చేస్తామని బీజేపీ చెబుతోంది. హర్యానాలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏం చేసిందో చెప్పాలని అరవింద్ కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఒరిగేదేమీ లేదన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



# బ్లాక్ అవుట్ ఫిట్‌లో సంయుక్త : గ్లామర్, గ్రేస్‌కి న్యూ డెఫినిషన్!





సౌత్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటూ వరుస విజయాలతో దూసుకెళ్తున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. బ్లాక్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, స్టన్నింగ్ లుక్‌తో ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానుల మనసును దోచుకుంటున్నాయి. సమకాలీన ఫ్యాషన్‌కి సరికొత్త నిర్వచనం ఇస్తూ సంయుక్త ఈ సారి కూడా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించింది. ఆమె ధరించిన బ్లాక్ టాప్, స్కర్ట్ లుక్ హుందాగా, క్లాసీగా కనిపిస్తుంది. ఈ ఫోటో షూట్‌లో ఫ్యాషన్ స్టైలిస్ట్ శ్రుతి మంజరి ఆధ్వర్యంలో ఈ లుక్ డిజైన్ చేయబడింది. ఆమె వేసిన డిజైనర్ అవుట్‌ఫిట్‌లో సంయుక్త మోడ్రన్ ఫ్యాషన్ ట్రెండ్‌ను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ ఇషాన్ నిఖిల్ గిరి ఈ ఫోటోలను తన ప్రత్యేకమైన టెక్నిక్‌తో అందంగా క్యాప్చర్ చేశారు. ఫోటోలో బ్లాక్ కలర్ మోడ్రన్ టాప్, స్టైలిష్ స్కర్ట్‌తో పాటు మెరిసే బ్రేస్లెట్, సింపుల్ బ్లాక్ బ్లేజర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తూ కనిపిస్తుంది సంయుక్త. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన వెంటనే నెటిజన్లు, అభిమానులు సంయుక్తకు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సాంప్రదాయ లుక్‌లో మాత్రమే కాకుండా, మోడ్రన్ స్టైల్స్‌లో కూడా సంయుక్త చాలా స్టన్నింగ్‌గా కనిపిస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఇక కెరీర్ పరంగా చూసుకుంటే, సంయుక్త ప్రస్తుతంపెద్ద సినిమాలతో బిజీగా ఉంది. నిఖిల్ సరసన 'స్వయంభూ' చి పలు త్రంలో నటిస్తుండగా, మలయాళంలో మోహన్‌లాల్ సరసన 'రామ్' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే, బాలీవుడ్‌లో 'మహారాగ్ని' సినిమాతో కూడా సంయుక్త ఎంట్రీ ఇవ్వబోతుండటం విశేషం.

# ఒక్క క్షణం మతి పోగొట్టిన నటవారసురాలు





సారా అలీఖాన్ – అందం.. ప్రతిభ.. అణకువ.. ఇలా ఏ కోణంలో చూసినా ది బెస్ట్ ఇన్ బాలీవుడ్. మామ్ అమృతను పోలి ఉండే సారా, పాపా సైఫ్ సలహాతో చిత్రసీమలో ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ డమ్ అందుకునే దిశగా సాగుతోంది. ఇప్పటికే తాను నటించిన సినిమాలతో నటిగా పేరు తెచ్చుకుంది. మరోవైపు ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ లోను ట్రెండ్ సెట్టర్ గా మారుతోంది. నిరంతరం సామాజిక మాధ్యమాల్లో సారా అలీఖాన్ ఫోటోషూట్లు వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా అద్భుతమైన అబుజానీ సందీప్ కోస్లా డిజైనర్ గౌనులో సారా కనిపించింది. గోల్డెన్ గౌను కాంబినేషన్ యాక్సెసరీస్‌లో రెట్రో గ్లామర్‌ను వెదజల్లుతూ కనిపించింది సారా. వెండి ఒత్తులతో మిరుమిట్లు గొలిపేలా అందంగా అలంకరించిన ఆకర్షణీయమైన గోల్డెన్ గౌనులో అద్భుతమైన రూపంతో సారా అభిమానులను థ్రిల్ చేసింది. సారా ధగధగా మెరిసే వెండి డిజైన్లతో అలంకరించిన స్లీవ్‌లెస్ గోల్డెన్ గౌనులో ఓపెన్ హిప్ ..థై స్లిట్ లుక్ తో గుబులు రేపింది. బాహ్య అంతరిక్షంలో నాట్ అవుట్ ఆఫ్ ప్లేస్ అని దీనికి క్యాప్షన్ ఇచ్చింది. సారా ఈ కొత్త లుక్ లో హెడ్ టర్నర్ గా నిలిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 45.8 మిలియన్ల మంది అనుచరులకు ఇది స్పెషల్ ట్రీట్ గా మారింది. సైఫ్ అలీ ఖాన్ – అమృతా సింగ్ ల కుమార్తె సారా అలీఖాన్. కానీ ఆమె తల్లిదండ్రులు 2004లో విడిపోయారు. తనకు ఇబ్రహీం అనే తమ్ముడు ఉన్నాడు. సారా 2018లో దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌తో కలిసి అభిషేక్ కపూర్ రొమాంటిక్ ఇంటర్-ఫెయిత్ లవ్ స్టోరీ %-%కేదార్‌నాథ్%-%లో నటించింది. ఆ తర్వాత రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన యాక్షన్ చిత్రం %-%సింబా%-%లో నటించింది. రోహిత్ శెట్టి పిక్చర్స్, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్, ధర్మ ప్రొడక్షన్స్ ఈ సినిమాని నిర్మించాయి. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్, సోనూ సూద్ కీలక పాత్రలు పోషించగా, అజయ్ దేవగణ్ తన %-%సింగం%-% పాత్రతో అతిధిగా కనిపిస్తాడు. లవ్ ఆజ్ కల్, కూలీ నంబర్ 1, అత్రంగి రే, గ్యాస్‌లైట్, జరా హాట్కే జరా బచ్కే, మర్డర్ ముబారక్ వంటి సినిమాల్లో కూడా భాగమైంది. 1942లో భారతదేశ స్వాతంత్ర్య పోరాటం చుట్టూ తిరిగే చారిత్రాత్మక జీవితచరిత్ర చిత్రం %-%ఏ వతన్ మేరే వతన్%-%లో సారా చివరిసారిగా ఉషా మెహతాగా కనిపించింది. దీనిని కన్నన్ అయ్యర్ రచించి దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ నిర్మించారు, ఇందులో ఇమ్రాన్ హష్మి, అలెక్స్ ఓ నెల్ కూడా నటించారు. ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతోంది. సారా నటించిన %-%మెట్రో... ఇన్ డినో%-, -%స్కై ఫోర్స్%-, -%ఈగిల్%-% విడుదలకు రావాల్సి ఉంది.

# మృణాల్ అల్ట్రా గ్లామర్.. ఆ డ్రెస్సుకే అందం వచ్చింది







సీతారామం మూవీతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన అందాల భామ మృణాల్ ఠాకూర్, ఈ బ్యూటీ మొదటి చిత్రంతోనే తన అందం, అభినయంతో ఆడియన్స్‌ని ఆకట్టుకుంది. తెలుగు ప్రేక్షకులు ఈ సినిమా తర్వాత మృణాల్ ఠాకూర్‌కు అభిమానులుగా మారారు. ఇటీవల, హాయ్ నాన్న సినిమాతో మరోసారి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చూపించి, రెండో బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. అయితే ఆ తరువాత వచ్చిన ఫ్యామిలీ స్టార్ మాత్రం డిజాస్టర్ అయ్యింది. ఇక టాలీవుడ్‌లో ఎక్కువగా మృణాల్‌ని పెర్ఫార్మెన్స్ పరంగా ట్రెడిషన్ అమ్మాయిలా బేస్డ్ క్యారెక్టర్స్‌లో చూస్తున్నాం. కానీ, రియల్ లైఫ్‌లో ఆమె పూర్తి భిన్నంగా ఉంటుంది. మృణాల్ ఠాకూర్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యేవారికి ఆమె అల్ట్రా మోడ్రన్ లుక్‌తో కనిపిస్తుందనే విషయం తెలిసిందే. బాలీవుడ్‌లో కూడా ఆమె ఎక్కువగా బోల్డ్ పాత్రల్లో కనిపిస్తుంది. అలాగే కంటెంట్ బేస్డ్ కథలు బాలీవుడ్‌లో మృణాల్‌కి మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఆమె చేతిలో పూజా మేరీ జాన్ అనే సినిమా ఉంది. దీనితో పాటు, తెలుగులో కూడా కొన్ని ప్రాజెక్ట్స్ చర్చల దశలో ఉన్నాయని సమాచారం. కోలీవుడ్ ఎంట్రీ కూడా దాదాపు ఖాయమని వినిపిస్తోంది. మృణాల్‌ఠాకూర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా గ్లామర్ ఫోటోషూట్స్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ ఉంటుంది. ఫ్యాషన్ ఈవెంట్స్‌లో మోడ్రన్ అవుట్‌ఫిట్‌లతో మృణాల్ సందడి చేస్తోంది. ఈ ఫోటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ట్రెడిషనల్, క్యాజువల్ అవుట్‌ఫిట్స్ మృణాల్ ఠాకూర్ అందానికి పర్ఫెక్ట్‌గా సూట్ అవుతాయనే కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా, మృణాల్ ఠాకూర్ ఐఫా ఈవెంట్ లో ఎల్లో కలర్ డ్రెస్ లో కనిపించింది. ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయ్యాయి. ఈ అవుట్‌ఫిట్‌లో ఆమె నవ్వుతో అందంగా కనిపిస్తోంది. చెవులకు మ్యాచింగ్ బుట్టలు ధరించి, గ్లామర్ కు నిలువెత్తు రూపంలా మృణాల్ ఠాకూర్ చూపరులను ఆకట్టుకుంటోంది.

# అందాల రాక్షసి బికినీ షో

నార్త్ లో బుల్లి తెర ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ మౌని రాయ్. సుదీర్ఘ కాలం పాటు టీవీ సిరీస్ లు, షో లు చేయడం ద్వారా హీరోయిన్ రేంజ్ గుర్తింపును సొంతం చేసుకున్న మౌనీ రాయ్ ఈ మధ్య కాలంలో చాలా తక్కువ సమయంలోనే బాలీవుడ్ లో మోస్ట్ పాపులారిటీని సొంతం చేసుకుంది. హీరోయిన్ గానే కాకుండా కీలక పాత్రల్లో నటిస్తూ, విలన్ వేషాలు వేస్తూ కన్నులు విందు చేస్తుంది. ఆ మధ్య బ్రహ్మోత్సవం సినిమాలో రాక్షసి పాత్రలో నటించి విలనిజంతో మెప్పించి అందాల రాక్షసి అంటూ పేరు దక్కించుకున్న మౌని రాయ్ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా సముద్ర అందాలను చూపిస్తూ, బికినీలో తన అందాన్ని చూపించడం ద్వారా వైరల్ అయింది. ఈమె వీడియో షేర్ చేయడం తో పాటు, అందులో బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ స్థాయిలో అందాల ఆరబోత చేసిన ఈ అమ్మడికి అంతా కూడా ఫిదా అవుతున్నారు. ఈ స్థాయి అందంగా ఉన్న మౌనీ రాయ్ ని ఇన్నాళ్లు బాలీవుడ్ మిస్ అయిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే, ఇప్పటికి అయినా వరుసగా సినిమా ఆఫర్లు వస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట అందుకు సంబంధించిన స్టిల్స్ వైరల్ అవుతున్నాయి. మౌనిరాయ్ ఈమధ్య కాలంలో వరుసగా మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ మూడు సినిమాలతోనూ మెప్పించింది. వచ్చే ఏడాదిలోనూ ఈమె నటిస్తున్న రెండు మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో మరికొన్ని సినిమాలకు సైతం మౌని రాయ్ సైన్ చేసిందని తెలుస్తోంది. ఈ స్థాయిలో వరుసగా సినిమాలు చేస్తున్న మౌని రాయ్ తాజాగా బికినీ అందాలతో మతి పోగొట్టింది. ఇంతటి అందం కేవలం మౌని రాయ్ కే సాధ్యం అన్నట్లుగా ఆమె ఫ్యాన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. మౌని రాయ్ నాలుగు పదుల వయసుకు చేరువ అయినా పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగానే అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రెగ్యుతాజాగా మరోసారి పాతికేళ్ల పడుచు అమ్మాయిలను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే ఉయిల..ను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే న్నాయి. సైతం పక్కకు నెట్టే విధంగా చాలా అందంగా బికినీ లో ఫోజ్ ఇచ్చింది. పదేళ్లుగా ఇండస్ట్రీలో ఈమెకు సరైన ఆఫర్లు రాక పోవడం విడ్డూరంగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తే మరికొందరు మాత్రం ఇకపై అయినా ఈమెకు మంచి ఆఫర్లు వస్తాయేమో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

